

రాజ్‌భవన్‌లో గవర్నర్ జిష్ణుదేవ్‌తో మర్యాదపూర్వకంగా భేటీ అయిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, చామల కిరణ్‌కుమార్ రెడ్డి, వేం నరేందర్ రెడ్డి తదితరులు సీఎం వెంట ఉన్నారు.


# మనం

జనం కోసం అక్షర యజ్ఞం..

హైదరాబాద్ – గురువారం – 07 – నవంబర్ – 2024 సంపుటి : 8 సంచిక : 318 పేజీలు : 8 వెల : రూ. 5




అభినందనలు మిత్రమా 2


HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM | GUNTUR | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA




# సర్వే షురూ

## ఫోన్ నెంబర్‌తో సహా ప్రతి ఒక్కరి వివరాలు సేకరిస్తారు

- ఆధార్ కార్డు వివరాలు ఆప్షనల్ మాత్రమే
- రాష్ట్ర వ్యాప్తంగా కోటి 17 లక్షల 44 వేల ఇళ్లు
- 87 వేల 900 ఎన్యుమరేటర్ల నియామకం
- ఎలాంటి పత్రాలు ఇవ్వాల్సిన అవసరం లేదు
- సమగ్ర ఇంటింటి సర్వేను ప్రారంభించిన మంత్రి పొన్నం ప్రభాకర్

**హైదరాబాద్, నవంబర్ 6 (మనంన్యూస్) :** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సమగ్ర ఇంటింటి సర్వే షురువైంది. సర్కారు ఉద్యోగులు ఇంటింటికీ వెళ్లి కుటుంబాల వివరాలను సేకరిస్తున్నారు. కుటుంబంలోని సభ్యులందరి వ్యక్తిగత వివరాలు, కుటుంబానికి చెందిన ఆదాయం, ఆస్తులు, అప్పులు వంటి వివరాలతో పాటు కులం, ఉపకులం, మతం వంటి సమగ్ర వివరాలను సేకరిస్తారు. కుటుంబంలోని ప్రతి ఒక్కరి ఫోన్ నెంబర్‌తో సహా వివరాలన్నీ నమోదు చేసుకుంటారు. రాష్ట్రవ్యాప్త సమగ్ర కుటుంబ సర్వేను మంత్రి పొన్నం ప్రభాకర్ మంగళవారం హైదరాబాద్‌లో ప్రారంభించారు. జిల్లాల్లో ఈ ఈకార్యక్రమాన్ని మంత్రులు, ప్రజా ప్రతినిధులు ప్రారంభించారు. రాజధానిలో పొన్నంతో పాటు మేయర్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్, కలెక్టర్ అనుదీప్, జీహెచ్ఎంసీ అధికారులు పాల్గొన్నారు. ఎన్యుమరేటర్లకు సర్వే కిట్ అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా సమగ్ర కుటుంబ సర్వే జరుగుతుందని తెలిపారు. 150 ఇండ్లకు ఒక ఎన్యుమరేటర్ సర్వే వివరాలు తీసుకుంటున్నారని అన్నారు. మొదటి మూడు రోజులు ఇండ్లకు స్టిక్కర్ అంటిస్తారని వివరించారు. ఆ తర్వాత ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఇళ్లకు వివరాలు సేకరిస్తారని వెల్లడించారు. ఈ సర్వే కు పబ్లిక్ సహకరించాలని కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా కోటి 17 లక్షల 44 వేల ఇళ్లు ఉన్నాయని తెలిపారు.సర్వే కోసం 87 వేల 900 ...మిగతా 2లో



దేశ సామాజిక ముఖ చిత్రాన్ని మార్చే

## సాహసమిది

కుల గణన.. దేశ సామాజిక ముఖచిత్రాన్ని మార్చే సాహసమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ట్విటర్ వేదికగా హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఈ కార్యక్రమం చేపట్టడం ఆనందం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న కులగణన కార్యక్రమం తెలంగాణ వ్యాప్తంగా ఇవాళ ప్రారంభమైందని తెలిపారు. ఈ కార్యక్రమంపై రేవంత్ రెడ్డి స్పెషల్ ట్వీట్ చేశారు. రాహుల్ గాంధీ తెలంగాణ పర్యటనకు సంబంధించిన వీడియోను పోస్ట్ చేశారు. ముఖ్యమంత్రి.. ఆకాశం భూమి ఏకమై, అవకాశాల్లో సమానత్వం, అణగారిన వర్గాల సామాజిక న్యాయం కోసం చేస్తోన్న యజ్ఞం ఇదని తెలిపారు.

# ట్రంప్ గెలిచెన్

## రెండోసారి అమెరికా అధ్యక్ష పీఠంపై డొనాల్డ్

- 277 సీట్లలో ఘన విజయం
- 'ట్రంప్'కార్డ్‌పై యువత మోజు
- 11 ఓట్ల దూరంలో కమలా

**వాషింగ్టన్,నవంబర్ 6:** ఉత్కంఠగా సాగిన అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్ ఘన విజయం సాధించారు. అమెరికా 47వ అధ్యక్షుడిగా ట్రంప్ బాధ్యతలు చేపట్టనున్నారు. ఆయన అమెరికా అధ్యక్షుడు కావడం ఇది రెండోసారి. ఈ ఎన్నికల్లో ట్రంప్ 277 సీట్లలో విజయం సాధించారు. అధ్యక్షుడు కావడానికి మ్యాజిక్ ఫిగర్ 270 కాగా ఆయన 7 స్థానాల ఎక్కువగానే గెలుచుకున్నారు. ఇక డెమోక్రటిక్ పార్టీ అభ్యర్థి కమలా హారిస్ 266 సీట్లతో సరిపెట్టుకున్నారు. ఇంకా 35 చోట్ల కౌంటింగ్ కొనసాగుతోంది. ట్రంప్ గెలుపుతో రిపబ్లికన్లు సంబురాలు చేసుకుంటున్నారు. ట్రంప్ ప్రచారం, ఆయనపై జరిగిన హత్యాయత్నంతో ఆయనకు మద్దతు పెరిగింది. అంతే కాదు డిబెట్ లో పై చేయి సాధించడంతో ఆయన ముందుకు దూసుకెళ్లాడు. అయితే డెమోక్రటిక్ పార్టీ తమ అధ్యక్ష అభ్యర్థి బైడెన్ తప్పించి కమలా హారిస్‌కు అవకాశం ఇచ్చింది. దీంతో ట్రంప్‌కు కాస్త ఆధిక్యం తగ్గింది. హారిస్, ట్రంప్ హోరాహోరీగా ప్రచారం చేశారు. ముందుస్తు సర్వేల్లో కమలా హారిస్ ముందు ఉండగా.. చివరి సర్వే ట్రంప్ ఆధిక్యంలోకి దూసుకొచ్చాడు. ట్రంప్ ప్రచారాన్ని హారిస్ గట్టిన తిప్పికొట్టినా.. ప్రజలు ట్రంప్ వైపే మొగ్గు చూపారు. ముఖ్యంగా యువ ఓటర్లంతా రిపబ్లికన్ పార్టీ వైపే వెళ్లారు. దీంతో ట్రంప్ విజయం ఖాయమైంది. కీలకమైన స్వింగ్ రాష్ట్రాలైన జార్జియా, పెన్సిల్వేనియాలను కైవసం చేసుకున్న తర్వాత ట్రంప్ విజయం దాదాపు ఖరారు అయింది. ట్రంప్ 2016 అధ్యక్ష ఎన్నికలలో 538 ఎలక్టోరల్ ఓట్లలో 304 గెలుచుకున్నప్పటికీ ప్రజాదరణ పొందిన ఓట్లను గెలుచుకోవడంలో విఫలమయ్యారు.రిపబ్లికన్ అధ్యక్ష అభ్యర్థి డొనాల్ ట్రంప్ భార్య మెలానియా ట్రంప్‌నకు విజయ ప్రసంగంలో ధన్యవాదాలు తెలిపారు. ట్రంప్ తన ప్రసంగాన్ని మధ్యలోనే వదిలేసి భార్య చెంపపై ముద్దుపెట్టుకున్నాడు. 'దేవుడు ...మిగతా 2లో

# అయ్యో హ్యారిస్...



కమలా హారిస్ ఓటమిని జీర్ణించుకోలేకున్న ఆమె పూర్వీకుల గ్రామం హారిస్ గెలుపుపై ధీమాతో దీపావళి కంటే పెద్ద సంబరం జరుపుకునందుకు సిద్ధమైన తమిళనాడులోని కమలా హారిస్ తల్లిగారి స్వగ్రామం తులసేంద్రపురం ఒక్కసారిగా మూగవోయింది. అయితే ఊహించని పరాజయం నుంచి తిరిగి ఒక కెరటంలా ఆమె ఏదో ఒక రోజు దూసుకు వస్తారని పలువురు గ్రామస్తులు ఆశాభావం వ్యక్తం చేశారు.



# 'కేశవాపురం' రద్దు

## రూ. 2 వేల కోట్లు ఆదా

## బీఆర్ఎస్ ప్రభుత్వ మరో ప్రాజెక్టు క్యాన్సిల్

**హైదరాబాద్, నవంబర్ 6(మనంన్యూస్):** గత బీఆర్ఎస్ ప్రభుత్వ మరో నిర్ణయాన్ని సర్కారు రద్దు చేసింది. గోదావరి ఫేజ్ 2లో భాగంగా హైదరాబాద్ శివార్లలో గత ప్రభుత్వం తలపెట్టిన కేశవాపురం రిజర్వాయర్ పనులను రాష్ట్ర ప్రభుత్వం రద్దు చేసింది. గోదావరి జలాలను కొండపోచమ్మసాగర్ నుంచి కేశవాపురం రిజర్వాయర్ కు.. అక్కడి నుంచి హైదరాబాద్ కు తాగునీటి అవసరాల పేరిట గత ప్రభుత్వం డిజైన్ చేసిన పనులను విరమించుకుంది. మెఘా ఇంజనీరింగ్ కంపెనీకి ఇచ్చిన ఈ కాంట్రాక్టును రద్దు చేస్తూ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, అర్బన్ డెవెలప్మెంట్ ఇంజనీరింగ్ విభాగం ...మిగతా 2లో




ఆస్ట్రేలియా నగరమైన సిడ్నీలో జరుగుతున్న 67వ కామన్వెల్త్ పార్లమెంటరీ అసోసియేషన్ కాన్ఫరెన్స్ లో పాల్గొంటున్న తెలంగాణ శాసన బృందం. సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్, మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాష్ ముదిరాజ్, లేజిస్లేచర్ సెక్రటరీ డా. వి నరసింహా చార్యులు.'పార్లమెంటరీ ప్రక్రియలో కృత్రిమ మేధస్సు ఉపయోగం-ఆచరణకు అవకాశాలు మరియు సవాళ్ళు' అన్న అంశంపై ప్రసాద్ కుమార్ ప్రసంగించారు.

# మూడు సార్లు రాయొచ్చు

## జేఈఈ అడ్వాన్స్‌డ్‌పై రెండేళ్ల పరిమతి సడలింపు

## ఒలంపియాడ్‌లో పాసైతే డైరెక్ట్ అడ్మిషన్

హైదరాబాద్ : ఐఐటీల్లో బీటెక్ సీట్లు భర్తీ చేసేందుకు నిర్వహించే జేఈఈ అడ్వాన్స్‌డ్ పరీక్షను విద్యార్థులు ఇక నుంచి మూడు సంవత్సరాలు రాసేందుకు అనుమతి లభించింది. ఇప్పటి వరకు వరుసతగా రెండు సార్లు (సంవత్సరాలు) మాత్రమే అవకాశం ఉండగా మూడేళ్లు రాసుకునే అవకాశాన్ని కల్పిస్తున్నట్టు కేంద్రం ప్రకటించింది. 2022-23 విద్యా సంవత్సరంలో ఇంటర్మీడియెట్ పాసైన వారు ఈ సారి కూడా ఈ పరీక్షను రాయవచ్చు. జేఈఈ అడ్వాన్స్‌డ్ 2025 నుంచి నిర్వహిస్తున్న ఐఐటీ కాన్పూర్ ఈ విషయాన్ని తెలియజేసింది. 2000 అక్టోబర్ 1 లేదా ఆ తర్వాత జన్మించిన వారు మాత్రమే 2025 అడ్వాన్స్‌డ్ పరీక్ష రాసేందుకు అర్హులంటూ కూడా అది ప్రకటించింది. ఈ విషయంలో ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులకు అయిదేళ్ల మినహాయింపు ఉంటుంది. ...మిగతా 2లో

# నాణ్యమైన విద్య మా ధ్యేయం



**హైదరాబాద్, నవంబర్ 6(మనం న్యూస్):** విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడమే తమ లక్ష్యమని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఖమ్మం జిల్లా వైరా,మధిర నియోజకవర్గాలకు చెందిన విద్యార్థులతో బుధవారం సచివాలయంలో ముఖ్యమంత్రి మాట్లాడారు. అందరికి విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని స్పష్టం చేశారు.విద్యార్థులకు డైట్, కాస్మోటిక్ చార్జీలు పెంచామని తెలిపారు. 21వేల మంది ఉపాధ్యాయులకు పదోన్నతులు,11,062 ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేశామన్నారు. దేశ నిర్మాణంలో భాగస్వామ్యం కావాలని విద్యార్థులకు సూచించారు. సామాజిక న్యాయం అందించేందుకు ప్రభుత్వం కుల గణన సర్వే నిర్వహిస్తోందని.. ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనార్టీల కోసం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మిస్తున్నామని చెప్పారు. ప్రతీ నియోజకవర్గంలో 20 నుంచి 25 ఎకరాల్లో ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మిస్తున్నామని తెలిపారు. వచ్చే విద్యాసంవత్సరం లోగా నిర్మాణాలు పూర్తి చేయాలని ప్రభుత్వం భావిస్తోందన్నారు. చదువుతో పాటు స్కిల్ ఉంటేనే ఉద్యోగాలు లభిస్తాయన్నారు. ...మిగతా 2లో






# సర్వే షురూ

(మొదటి పేజీ తరువాయి)
ఎన్యుమరెటర్లు నియమించామన్నారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో 28 లక్షల ఇండ్లు ఉండగా 19 వేలకు పైగా ఎన్యుమరేటర్లు నియమించామన్నారు. ఈ సర్వే ద్వారా వచ్చే డేటా తో అన్ని వర్గాల వారికి భవిష్యత్ లో న్యాయం జరిగేలా చేస్తామన్నారు. కొందరు ఈ సర్వేను రాజకీయం చేయాలని చూస్తున్నారని తెలిపారు. వారి మాటలు ప్రజలు నమ్మొద్దని సూచించారు. సర్వేలో ఏమైనా సమస్యలు ఉంటే ప్రతిపక్షాలు నన్ను అడగాలని తెలిపారు. ప్రజల సహకారం ఉంటేనే సర్వే సక్సెస్ అవుతుందన్నారు. అందరి సలహా సూచనలు తీసుకున్న తర్వాతనే సర్వే ప్రశ్నలు తయారు చేశామన్నారు. ఆధార్ కార్డు వివరాలు ఆప్షనల్ మాత్రమే.. ఎలాంటి పత్రాల జిరాక్సులు ఇవ్వాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు.

**సర్వేకు సహకరించాలి : శ్రీధర్ బాబు**
రంగారెడ్డి జిల్లా శంకర్‌పల్లిలో సర్వేను మంత్రి శ్రీధర్ బాబు ప్రారంభించారు. విద్య, ఉపాధి, సామాజిక, రాజకీయ, ఆర్థిక ప్రణాళికల కోసమే తప్ప సర్వే ద్వారా రేషన్ కార్డులు, ఆరోగ్య శ్రీ కార్డులు తొలగించడానికి కాదని స్పష్టం చేశారు. అందుకని, ప్రజలు ఎలాంటి భయాందోళనలు చెందకుంటా ఎన్యూమరేటర్లు అడిగిన వివరాలన్నీ అందించి, వారికి సహకరించాలని కోరారు.

**అందరికీ లబ్ధి**
సమగ్ర కుటుంబ సర్వేతో ప్రజలందరికి అన్ని విధాలా లబ్ధి చేకూరుతుందని దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. ఈ సర్వేతో రాష్ట్ర ప్రజల ఆర్థిక స్థితిగతుల అంచనా వేయడం జరుగుతుంది. బీసీ కుల గణనతో కులాల వారీగా రాజకీయ అవకాశాలు లభించే అవకాశం ఉందన్నారు. సమగ్ర సర్వే సేకరించిన సమాచారం గుప్తంగా ఉంచబడుతుందన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీల, మైనార్టీలకు సామాజిక, ఆర్థిక న్యాయం జరగడం కోసమే ఈ సమగ్ర సర్వే అన్నారు మంత్రి కొండా సురేఖ. 1831లో బ్రిటీష్ కాలంలో జరిగిన కుల గణన తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం మళ్లీ ఇంటింటి సమగ్ర సర్వే నిర్వహిస్తుందన్నారు. రాహుల్ గాంధీ ఛాలెంజ్ గా తీసుకుని కులగణన చేపట్టాలని సమగ్ర కుటుంబ సర్వే నిర్వహి ంచాలన్నారు.. రాష్ట్రంలో పథకాలు దేశానికే ఆదర్శం అన్నారు.

# మోదీ సిగ్నల్ కోసం..




- ప్రారంభానికి ఎదురు చూస్తున్న చర్లపల్లి శాటిలైట్ రైల్వేస్టేషన్
- రెండస్తులు, 9 ప్లాట్ ఫామ్‌లు, 9 లిఫ్టులు, 5 ఎస్కలేటర్లు, 2 ఫుట్ ఓవర్లతో అధునాతనంగా నిర్మాణం
- పరిశీలించిన కిషన్ రెడ్డి, బండి సంజయ్

**హైదరాబాద్, నవంబర్ 6(మనంన్యూస్):** హైదరాబాద్ నగరంలో అతి పెద్ద రైల్వేస్టేషన్ రూపుదాల్చింది. అదే చర్లపల్లి రైల్వేస్టేషన్. సికింద్రాబాద్, కాచిగూడ, హైదరాబాద్ స్టేషన్లపై రోజురోజుకు రైళ్ల ఒత్తిడితోపాటు ప్రయాణికుల తాకిడి పెరుగుతుండటంతో ప్రత్యామ్నాయ రైల్వేస్టే షన్ గా దక్షిణ మధ్య రైల్వే చర్లపల్లి రైల్వేస్టేషన్ ను అభివృద్ధి పరిచింది. రూ.430 కోట్ల వ్యయంతో విమానాశ్ర యం తరహాలో రెండంత స్తుల్లో దీన్ని నిర్మించారు. మొత్తం 9 ప్లాట్ ఫాంలు, 9 లిఫ్ట్ లు, 5 ఎస్కలేటర్లు, రెండు ఫుట్ ఓవర్ వంతెనలు అందుబాటులోకి వచ్చాయి. ఇప్పటికే 5 ప్లాట్ ఫాంలు ఉంటే మరో నాలుగింటిని అదనంగా నిర్మించారు.

**ప్రధానమంత్రి సమయం ఇస్తే చాలు**
ప్రధానమంత్రి నరేంద్రమోడీ వీలుచూసుకొని చర్లపల్లి స్టేషన్ ను ప్రారంభించబోతున్నారు. దీనికి ఇంకా తేదీ ఖరారు కాలేదు. పనులన్నీ పూర్తికావ డంతో కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజ య్ లు స్టేషన్ ను పరిశీలించి వెళ్లారు. రాష్ట్ర ప్రభు త్వం ఇక్కడకు చేరుకునేందుకు రోడ్లను విస్తరిం చే పనులను చేపట్టింది. ప్రస్తుతం ఆరు ఎక్స్ ప్రెస్ రైళ్లు నడిచేలా, 12 రైళ్లను ఈ స్టేషన్ లో ఆపేలా రైల్వేబోర్డు నుంచి అనుమతులు లభించాయి. ప్రధా నమంత్రి నరేంద్రమోడీ ప్రారంభించడమే తరు వాయి.. స్టేషన్ నుంచి రైళ్లు నడిపేందుకు దక్షిణ మధ్య రైల్వే సిద్ధంగా ఉంది.

# మూడు సార్లు రాయొచ్చు

(మొదటి పేజీ తరువాయి)
**ఒలంపియాడ్‌లో పాల్గొన్న వారికి డైరెక్ట్ అడ్మిషన్**
అంతర్జాతీయ ఒలంపియాడ్‌లో పాల్గొన్న విద్యార్థులకు జేఈఈ అడ్వాన్స్‌డ్‌తో సంబంధం లేకుండా ఐఐటీ కాన్పూర్‌లో బీటెక్, బీఎస్ కోర్సుల్లో డైరెక్టుగానే అడ్మిషన్స్ ఇవ్వనున్నట్టు పేర్కొన్నది.




# ట్రంప్ గెలిచెన్



(మొదటి పేజీ తరువాయి)
నా ప్రాణాన్ని ఒక కారణంతో తప్పించాడు' అని ట్రంప్ చెప్పారు. డోనాల్ ట్రంప్ తన 'విక్టరీ స్పీచ్'లో ఒక హత్యాయత్నాన్ని గుర్తుచేసుకుంటూ 'దేవుడు ఒక కారణం కోసం నా ప్రాణాలను విడిచిపెట్టాడు' అని పేర్కొన్నాడు.

**ట్రంప్ రాజకీయ చరిత్ర**
ఇదిలా ఉండగా, అమెరికా 47వ అధ్యక్షుడిగా పగ్గాలు చేపట్టబోతున్నారు డొనాల్డ్ ట్రంప్. 79 ఏళ్ల ట్రంప్ అమెరికా అధ్యక్ష పదవిని చేపట్టడం రెండోసారి. ట్రంప్ జూన్ 14, 1946న న్యూయార్క్ నగరంలోని క్వీన్‌లోని ఫ్రెడ్ ట్రంప్ , మేరీ అన్నే మాక్లియోడ్‌కు దంపతులకు నాలుగో సంతానంగా జన్మించారు. ట్రంప్ 1968లో యూనివర్శిటీ ఆఫ్ పెన్సిల్వేనియా నుండి ఆర్థికశాస్త్రంలో బ్యాచిలర్ ఆఫ్ సైన్స్ డిగ్రీని అందుకున్నారు. తొలుత వ్యాపారవేత్తగా రాణించిన ట్రంప్ రాజకీయాల్లో కూడా సత్తా చాటారు. 1885లో ట్రంప్ పూర్వీకులు జర్మనీ నుంచి అమెరికాకు వలస వచ్చారు. రియల్ ఎస్టేట్ రంగంలో ప్రముఖుడైన తన తండ్రి ఫ్రెడ్ ట్రంప్ స్ఫూర్తితో వ్యాపార రంగంలో అడుగు పెట్టాడు. ఇండియాలోని ముంబై, పుణెల్లోనూ రియల్ వెంచర్లు ప్రారంభించాడు. 2016 అధ్యక్ష ఎన్నికల్లో డెమోక్రటిక్ పార్టీ అభ్యర్థి హిల్లరీ క్లింటన్‌పై రిపబ్లికన్ పార్టీ అభ్యర్థిగా ట్రంప్ గెలిచారు. ఇప్పుడు కూడా డెమోక్రటిక్ పార్టీ మహిళా అభ్యర్థి కమలహారిస్‌పై గెలుపొందారు. 2020 అధ్యక్ష ఎన్నికల్లో బైడెన్ చేతిలో ఓడిపోయినప్పటికి ట్రంప్ రిపబ్లికన్ పార్టీపై తన ఆధిపత్యాన్ని కొనసాగించారు. ఎంతో పట్టుబట్టి మళ్లీ ఈసారి అదే పార్టీ నుంచి అభ్యర్థిగా బరిలోకి దిగారు. ట్రంప్ అనేక పార్టీలు మారారు. తొలుత ఆయన రిపబ్లికన్ పార్టీకి మద్దతు ఇచ్చారు. తర్వాత ఆయన రిఫార్మ్ పార్టీకి మారారు. మూడేళ్ల తర్వాత ఆయన డెమొక్రటిక్ పార్టీలో చేరారు. 2001 నుంచి 2008 వరకు ఆయన డెమొక్రాట్‌గా కొనసాగారు. తర్వాత ఆయన జాన్ మెక్కెయిన్‌ను అధ్యక్ష అభ్యర్థిగా బలపరుస్తూ రిపబ్లికన్ పార్టీలోకి వచ్చారు. ఆయన రిపబ్లికన్ పార్టీలోకి వచ్చే ముందు ఐదు నెలలపాటు తటస్థంగా ఉన్నారు. మొత్తం ఆరుగురు డెమొక్రటిక్, నలుగురు రిపబ్లికన్ పార్టీ అభ్యర్థులకు ఆయన సాయం చేశారు. వీరిలో రిపబ్లికన్ పార్టీ అభ్యర్థులకు అనుకూలంగా ఫలితాలు వచ్చాయి. దీంతో ఆయన రిపబ్లికన్లకు దగ్గరయ్యారు.

# 'కేశవాపురం' రద్దు




(మొదటి పేజీ తరువాయి)
జీవో జారీ చేసింది. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంతో కేశవపురం రిజర్వాయర్, అందులో భాగంగా చేపట్టే పనులకు అయ్యే దాదాపు రూ.2 వేల కోట్ల ఖర్చు ఆదా కానుంది. అదే ఖర్చుతో.. గోదావరి ఫేజ్ 2 స్కీమ్ ను మల్లన్నసాగర్ నుంచి ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్ జలాశయాల వరకు పొడిగించి, హైదరాబాద్ గ్రేటర్ సిటీ తాగునీటి అవసరాలకు తాగునీటిని అందించేలా రాష్ట్ర ప్రభుత్వం కొత్త ప్రతిపాదనలు సిద్ధం చేసింది. హైదరాబాద్ కు 10 టీఎంసీల తాగు నీటిని సరఫరా చేయటంతో పాటు జంట జలాశయాలకు 5 టీఎంసీల నీటిని అందించేలా మల్లన్నసాగర్ నుంచి బహుళ ప్రయోజనాలుండేలా 15 టీఎంసీల నీటిని పంపింగ్ చేసే ప్రాజెక్టు చేపట్టాలని ఇటీవలే రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది.

**త్వరలోనే టెండర్లు:** త్వరలోనే ఈ పనులకు టెండర్లు పిలవాలని హైదరాబాద్ వాటర్ బోర్డ్ అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. పాత టెండర్ల ప్రకారం ఎల్లంపల్లి నుంచి వచ్చే గోదావరి నీళ్లను మల్లన్నసాగర్ నుంచి కొండపోచమ్మ సాగర్, అక్కడి నుంచి లిఫ్ట్ చేసి కేశవపురం చెర్వు నింపుతారు. కేశవపురం చెర్వును 5 టీఎంసీల నీటిని నిల్వ చేసే రిజర్వాయర్ గా నిర్మిస్తారు. అక్కడి నుంచి ఘన్‌పూర్ మీదుగా హైదరాబాద్ కు 10 టీఎంసీల తాగునీటి అవసరాలకు సరఫరా చేయాల్సి ఉంది. ఆరేండ్లయినా ఈ పనులు ప్రారంభం కాలేదు. భూసేకరణ చిక్కులతో పాటు అనాలోచితమైన అలైన్మెంట్ కారణంగా పనులు ముందుకు సాగలేదు. గత ప్రభుత్వం అటవీ భూములు, రక్షణ శాఖ భూముల నుంచి ప్రాజెక్టును డిజైన్ చేయటం, ఎంచుకున్న పైపులైన్ రూట్ సరిగ్గా లేకపోవటంతో పనులు ముందుకు సాగలేదు. పనులు ఆగిపోయాయి. గత ప్రభుత్వం హయంలో ఈ టెండర్లను దక్కించుకున్న మెఘా కంపెనీ ఈ పనులు చేపట్టకుండా వదిలేసింది. 2017 నాటి ఎస్ఎస్ఆర్ రేట్ల ప్రకారం పనులు చేపట్టలేమని, 2024 ఎస్ఎస్ఆర్ రేట్ల ప్రకారం అంచనాలను సవరించాలని మెఘా కంపెనీ ఇటీవలే ప్రభుత్వానికి లేఖ రాసింది. రేట్ల పెంపును తిరస్కరించటంతో పాటు ఇప్పటివరకు పనులు చేపట్టని కారణంగా మెఘా కంపెనీకి కేటాయించిన టెండర్లను రద్దు చేయాలని ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. తక్కువ ఖర్చుతో గ్రేటర్ సిటీకి తాగునీటి సరఫరాతో పాటు ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్ నీటిని నింపేందుకు ఎక్కువ భాగం గ్రావిటీతో వచ్చేలా కొత్త అలైన్మెంట్ ప్రకారం పనులు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.

# అభినందనలు మిత్రమా

**అభివృద్ధి పునాదిగా మీ విజయం సాకారం**

**ఇరు దేశాల భాగస్వామ్యం మరింత బలోపేతం మిత్రమా**


**భారత ప్రధాని నరేంద్రమోదీ ట్వీట్**

వాషింగ్టన్, నవంబర్ 6: 2024 అమెరికా అధ్యక్ష ఎన్నికల ఫలితాల్లో రిపబ్లికన్ అభ్యర్థి డొనాల్డ్‌ట్రంప్ ఘన విజయం సాధించడంపై భారత ప్రధాని నరేంద్రమోదీ సోషల్ మీడియాలో స్పందించారు. హృదయపూర్వక అభినందనలు మిత్రమా అంటూ ట్విట్టర్ లో పోస్ట్ చేశారు.'గతంలో మీ హయాంలో జరిగిన అభివృద్ధి పునాదిగా నేడు మీ విజయం సాకారమైంది. భారత్-అమెరికా మధ్య సమగ్ర అంతర్జాతీయ, వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసుకోవడం కోసం, మన సంబంధాలకు పునరుజ్జీవం కల్పించడంపై దృష్టి సారిద్దాం. ఇరు దేశాల ప్రజల జీవితాలను మెరుగుపర్చేందుకు, ప్రపంచశాంతి వికాసానికి, స్థిరత్వానికి, శ్రేయస్సు కోసం కలసికట్టుగా పాటుపడదాం' అంటూ ప్రధాని మోదీ ట్వీట్ చేశారు.

**స్నేహబంధం..**
భారత ప్రధాని నరేంద్ర మోదీ, ట్రంప్ మధ్య మంచి స్నేహబంధం ఉందన్న సంగతి తెలిసిందే. 'హౌడీ, మోడీ!', 'నమోస్తే మోదీ' లాంటి కార్యక్రమాల్లో మోదీతో పాటు ట్రంప్ కూడా పాల్గొన్నారు. ట్రంప్ గత పాలనలో భారత్-అమెరికా సంబంధాలు మంచిగానే కొనసాగాయి. రెండోసారి ఎన్నికైన ట్రంప్ పాలనలో అవకాశాలతో పాటు సవాళ్లు కూడా ఎదురుకావచ్చని విశ్లేషణలు వెలువడు తున్నాయి. అమెరికాకు ప్రధాన వ్యూహాత్మక భాగస్వామి అయిన ఇండియాకు వాణిజ్యం, ఇమ్మిగ్రేషన్, సైనిక సహకారం, దౌత్యం వంటి అంశాల్లో ట్రంప్ తీసుకునే నిర్ణయాలు కీలకంగా మారనున్నాయని తెలుస్తుంది.



# ఆమె అమెరికా అధ్యక్ష పదవికి దూరం



అమెరికా అధ్యక్ష పదవి కోసం శతాబ్దాలనుంచి అనేక మంది మహిళలు పోటీ పడినప్పటికీ ... ఈనాటి వరకు విజయ తీరాలకు చేరలేకపోయింది. 248 ఏళ్ల అమెరికా ప్రజాస్వామ్య చరిత్రలో ఇప్పటి వరకు మహిళ అధ్యక్ష పాలన లేదు. ప్రస్తుతం భారత సంతతికి చెందిన కమలా హారిస్ కూడా డోనాల్డ్ ట్రంపునకు గట్టి పోటీనిచ్చి ఓడిపోయారు. సింగపూర్, ఫిన్లాండ్, శ్రీలంక సహా అనేక దేశాల్లో మహిళలే సారథులుగా ఉన్నారు. అమెరికాలో మాత్రం మహిళలు ఓటు హక్కు పొందేందుకే అనేక సంవత్సరాలు వేచి చూడాల్సి వచ్చింది. 1920లో అమెరికాలో మహిళలకు ఓటు హక్కు లభించినప్పటికీ...కొందరికి మాత్రమే పరిమితమైంది. అనేక పోరాటాల అనంతరం 1960లో అన్ని వర్గాలకు ఓటు హక్కు లభించింది. ఈ నేపథ్యంలో రాజకీయ చైతన్యం పొందినవారు చట్ట సభల్లో ప్రాతినిధ్యం వహించినప్పటికీ అధ్యక్షపీఠానికి మాత్రం దగ్గర కాలేకపోతున్నరు.

గతంలో మార్గరెట్ చేస్ స్మిత్, షెల్లీ చిసమ్ అధ్యక్ష అభ్యర్థిత్వానికి పోటీ పడ్డారు. హిల్లరీ క్లింటన్, కమలా హారిస్ ఎన్నికల వరకు చేరుకొని ఓటమి పాలయ్యారు. 2016లో హిల్లరీ అధ్యక్షపీఠానికి దగ్గరగా వచ్చినట్లే వచ్చి ఓడిపోయారు. అప్పటి ఎన్నికల్లో ట్రంప్ కంటే 30 లక్షల ఓట్లు ఎక్కువ సాధించారు కూడా. కానీ కీలకమైన ఎలక్టోరల్ కాలేజీలో మాత్రం ఆయన కంటే వెనుక పడిపోయారు. తాజాగా కమలా హారిస్ ట్రంపునకు గట్టిపోటీనిచ్చి పాపులర్, ఎలక్టోరల్ ఓట్లలో వెనుకపడిపోయి అధ్యక్షపదవిని కోల్పోయారు. అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో మహిళలు పోటీ చేసేందుకు గతంలో ఎన్నో ప్రయత్నాలు చేశారు. కొందరు అభ్యర్థిత్వానికి పోటీ పడి ఓడిపోగా మరికొందరు అధ్యక్ష బరిలో ఓటమి పాలయ్యారు.

ఈ క్రమంలో గతంలో అధ్యక్ష పీఠం కోసం ప్రయత్నించిన మహిళానేతలను పరిశీలిస్తే

1964లో తొలిసారి మార్గరెట్ చేస్ స్మిత్ అనే మహిళ రిపబ్లిక్ పార్టీ అభ్యర్థిత్వానికి పోటీ పడ్డారు.

1968లో షెల్లీ చిసమ్ తొలి నల్లజాతి మహిళా సెనెటర్‌గా ఎన్నికయ్యారు. 1972లో ఆమె డెమొక్రటిక్ అభ్యర్థిగా పోటీలో ఉన్నట్లు ప్రకటించారు. ఆమెకూ చుక్కెదురయ్యింది.

1980లో అమెరికాలో ఫెమినిజం ఊపందుకుంది. ఫలితంగా 1984లో తొలిసారిగా డెమోక్రటిక్ అభ్యర్థిగా గెరాల్డిన్ ఫెరారో అధ్యక్ష పదవికి పోటీ చేసి ఓడిపోయారు. 2008లో హిల్లరీ క్లింటన్ డెమొక్రటిక్ అభ్యర్థిగా బరిలో నిలిచారు..కానీ పార్టీ అభ్యర్థిత్వం దక్కించుకోలేక పోయారు. 2016 లో పోటీ చేసి ఓడిపోయారు. 2024లో అమెరికా అధ్యక్ష పదవికి పోటీ చేసిన కమలాహారిస్ ఓడిపోవడంతో అధ్యక్షపీఠాన్ని చేరుకోలేకపోయారు.

# నాణ్యమైన విద్య మా ధ్యేయం

(మొదటి పేజీ తరువాయి)
ఇవాళ్టి విద్యార్థులు రేపటి పౌరులుగా మారి తెలంగాణ అభివృద్ధిలో భాగస్వాములు కావాలి. సచివాలయం రాష్ట్రానికి గుండెకాయ లాంటిది. ఉన్నత చదువులు చదివి భవిష్యత్ లో మీరు సచివాలయంలో అడుగు పెట్టాలని పరిపాలనలో భాగస్వాములు కావాలని ఆకాంక్షిస్తున్నానన్నారు. గంజాయి, డ్రగ్స్ ఎక్కడ కనిపించినా 100కు డయల్ చేసి సమాచారం అందించండి. వ్యసనాలకు బానిసైతే జీవితాలు నాశనం అవుతాయి. ప్రతీ ఒక్కరు సామాజిక బాధ్యతను అలవరచుకోవాలి. 14 నవంబర్ న 15వేల మంది విద్యార్థులతో ఒక మంచి కార్యక్రమం తీసుకుంటున్నాం. అదే రోజు ఫేజ్-2 ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ మంజూరు చేయబోతున్నాం.. అని సీఎం తెలిపారు. ప్రభుత్వ వసతిగృహ విద్యార్థులకు డైట్, కాస్మోటిక్ చార్జీలు పెంచిన నేపథ్యంలో సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సంక్షేమ హాస్టల్స్ విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రి పొంగలేటి శ్రీనివాసరెడ్డి, ఎంపిలు బలరాం నాయక్, రామసహాయం రఘురాం రెడ్డి,ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ,ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పాల్గొన్నారు.



## సర్వేకు ప్రజలు స్వచ్ఛందంగా సహకరించాలి

- జడ్పీ సీఈవో కృష్ణారెడ్డి

**చేవెళ్ల, నవంబర్ 06(మనం న్యూస్):** సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేకు ప్రజలు సహకరించాలని జడ్పీ సీఈఓ కృష్ణారెడ్డి అన్నారు. బుధవారం సమగ్ర సర్వేను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక, ఆర్థిక,విద్య, ఉపాధి, రాజకీయ కుల సర్వే (సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే) కార్యక్రమాన్ని జిల్లాలో విజయవంతంగా నిర్వహించేందుకు జిల్లా అధికార యంత్రాంగం అన్ని చర్యలు చేపట్టిందని అన్నారు. 8 తేదీ వరకు హౌస్ సర్వే నిర్వహించి యజమానుల పేర్లను నమోదు చేసి ఇంటింటికీ స్టిక్కర్ అతికించడం జరుగుతుందన్నారు. 9వ తేదీ నుంచి ప్రభుత్వం రూపొందించిన నిర్దిష్టమైన ఫారం లో ఇంటిలోని ప్రతి ఒక్కరి సమగ్ర సామాజిక, విద్య, ఉపాధి, ఉద్యోగ, రాజకీయ కుల గణన నిర్వహించడం జరుగుతుందన్నారు.ఎన్యూమరేటర్లు, సూపర్ వైజర్ల కు ప్రజలు సంపూర్ణ సమాచారాన్ని అందించి కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో సహకరించాలని అన్నారు.చేవెళ్లలో మొత్తం 146 ఎన్యూమరేషన్ బ్లాక్స్ ఉన్నాయని, 10వేల ఇళ్లకు సికర్ వేయడం పూర్తైదని తెలిపారు. ఎన్యూమరేటర్లకు ప్రతి ఒక్కరు తమకు తెలిసిన పూర్తి సమాచారాన్ని అందించాలని కోరారు. ఒక్కో కుటుంబానికి 75 ప్రశ్నలు పొందుపర్చడం జరిగిందని, 30-40 నివి షాల సమయం పడుతుందని వివరించారు. అదేవిధంగా మండల పరిధిలోని డీపీవో సురేష్ మోహన్, సీపీవో సౌమ్య ఈర్లపల్లిలో, అదేవిధంగా చేవెళ్ల ప్రత్యేకాధికారి చేవెళ్ల, ఊరెళ్లలో సర్వే తీరుతెన్నులను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో హిమబిందు, ఎంపివో విఠలేశ్వర్, ఆయా గ్రామాల గ్రామ పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## కాటమయ్య కిట్లతో గీత కార్మికులకు భరోసా

- కాంగ్రెస్ హయాంలో కులవృత్తులకు పెద్దపీట
- బీసీలు రాజకీయంగా, ఆర్థికంగా ఎదగడం కోసమే కుటుంబ సమగ్ర సర్వే
- మంత్రులు కొండా సురేఖ, దామోదర్ రాజనర్సింహ



**సంగారెడ్డి నవంబర్ 6 మనం న్యూస్ ప్రతినిధి :** బుధవారం నాడు సంగారెడ్డి కలెక్టరేట్లో జిల్లా వెనుక బడిన తరగతుల శాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని గీత కార్మికులకు కాటమయ్య కిట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించి, జహీరాబాద్, మెదక్ పార్లమెంట్ పరిధిలో 60 కాటమయ్య కిట్లను లబ్ది దారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి టీఎస్ ఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి, జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం కులవృత్తులను ప్రోత్సహించడం కోసం కృషి చేస్తున్నట్లు తెలిపారు. సంప్రదాయ గీతా కార్మికులు ప్రమాదాల బారిన పడి ఎంతోమంది ప్రాణాలు పోగొట్టుకున్నారని అలాంటిది ఇంకా ముందు జరగకుండా ఉండడం కోసం ప్రభుత్వం వెనుక బడిన తరగతుల శాఖ తరపున గీత కార్మికులకు శిక్షణ అందించడంతోపాటు ఉచితంగా కాటమయ్య కిట్లను పంపిణీ చేస్తున్నట్లు రాష్ట్ర అటవీ దేవాదాయ శాఖ, జిల్లా ఇంచార్జ్ మంత్రి కొండా సురేఖ తెలిపారు. ఈ కాటమయ్య కిట్లు గీత కార్మికులకు ఆత్మస్థైర్యం ఇస్తాయన్నారు. ప్రమాదాల బారిన పడకుండా కాపాడుతాయి అన్నారు. బీసీలు రాజకీయంగా ఆర్థికంగా సామాజికంగా ఎదగడం కోసం తెలంగాణ ప్రభుత్వం సమగ్ర కుటుంబ సర్వే కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. ఈ కుటుంబ సర్వే వల్ల రాష్ట్రంలోని వివిధ వర్గాలకు చెందిన ప్రజల ఆర్థిక సామాజిక పరిస్థితి ప్రభుత్వానికి తెలుస్తుందని దానికి అనుగుణంగా ప్రభుత్వం వారి సంక్షేమం కోసం బతకాలు చేపట్టి వారి ఆర్థిక సామాజిక రాజకీయ అభివృద్ధి కోసం ప్రభుత్వం కృషి చేయునట్లు తెలిపారు. అత్యంత పురాతన వృత్తి ఆయన గీత కార్మిక వృత్తిని ప్రోత్సహించడం కోసం తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. గీత వృత్తిలో చెట్లపైనుండి పడి ఎంతోమంది ప్రాణాలు కోల్పోయారని ఎంతోమంది శాశ్వత అంగవైకల్యం పొందారని అలాంటి సంఘటనలు ఇక ముందు పునరావృతం కాకుండా ఉండటం కోసం ఎక్సైజ్, బీసీ సంక్షేమ శాఖ ల తరపున గీత కార్మికులకు శిక్షణ ఇచ్చి కాటమయ్య కిట్లను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో వివిధ గ్రామాలకు చెందిన గీత కార్మిక సహకార సంఘాలు గీత కార్మిక సంఘాలు ద్వారా ఈత కళ్ళు, నీరా, తాటికల్లు అమ్ముతూ సుమారు 3500 గీత కార్మిక కుటుంబాలు జీవనం సాగిస్తున్నాయని వారి కుటుంబాలను వెలుగుల నింపడం కోసం ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తున్నట్లు తెలిపారు. గత పది సంవత్సరాలలో గీత కార్మికులు ప్రమాదాల బారిన పడి సుమారు 750 మంది వరకు చనిపోయినట్లు అలాంటి సంఘటనలు జరగకుండా ఉండేందుకు కాటమయ్యకిట్లు ఉపయోగపడతాయన్నారు. అంతరించిపోతున్న కులవృత్తులను ప్రోత్సహించి ఆధునిక పరిజ్ఞానంతో అభివృద్ధి చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. నీరా విక్రయ కేంద్రాలను ప్రభుత్వం ప్రోత్సహించడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. నిరా విక్రయం కేంద్రాలను ప్రోత్సహించడం ద్వారా గీత కార్మికుల కుటుంబాలలో వెలుగులు నింపడానికి తెలంగాణ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో సెట్విన్ చైర్మన్ గిరిధర్ రెడ్డి ,అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్, మాధురి,జిల్లా వెనకబడిన తరగతుల అధికారి జగదీష్, జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ నవీన్ చంద్, జిల్లా కల్లు గీత కార్మికుల సంఘం అధ్యక్షులు ఆశన్న గౌడ్, కార్యదర్శి రమేష్ గౌడ్, గౌడ సంఘం నాయకులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పశువులకు గర్భకోశ వ్యాధి చికిత్స చేయించాలి

- మండల పశు వైద్యాధికారిని శిరీష



**చేవెళ్ల,నవంబర్ 06(మనం న్యూస్):** పశు సంతతిని అభివృద్ధి పర్చుకోవడానికి గర్భ కోశ వ్యాధి చికిత్స చేయించుకోవాలని మండల పశు వైద్యాధికారిని శిరీష అన్నారు. చేవెళ్ల మండల పరిధిలోని జాలగూడ గ్రామంలో పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పాడి పశువుల్లో గర్భకోశ చికిత్స శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.... పశువులలో గర్భ కోశ వ్యాధి చికిత్స చేసి ఆరోగ్యంతో ఉన్నా ఆవులకు ఏక కాలంలో ఎదకు వచ్చేటట్లు చేసి కృత్రిమ గర్భధారణ చేసి దూడలను పొందే కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. రైతులు దీన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

## వైస్ ఛాన్స్లర్‌కు సన్మానం



**రంగారెడ్డి,నవంబర్ 06(మనం న్యూస్):** పొట్టి శ్రీరాములు విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సర్ ను వెల్దండ నిత్యానందరావు ను ఎస్ ఆర్ ఆర్ ట్రస్ట్ చైర్మన్ ఎస్ రామ్ చందర్రావు ఆధ్వర్యంలో బుధవారము ఘనంగా సన్మానించారు. రామచంద్రరావు మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు విశ్వవిద్యాలయం వైశాల్ సరిగా పదవి బాధ్యతలు చేపట్టిన సందర్భంగా తమ ట్రస్ట్ తరఫున సన్మానించడం జరిగిందన్నారు. తమ ట్రస్ట్ ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుందని భవిష్యత్తులో కూడా సమాజానికి, పేద ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలు చేస్తూనే ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో ట్రస్టు ఉపాధ్యక్షులు వెంకటేశ్వరరావు, అల్లంపల్లి విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అన్ని వర్గాల అభివృద్ధికే సమగ్ర కుటుంబ సర్వే

- మంత్రి డి.శ్రీధర్ బాబు



**చేవెళ్ల,నవంబర్ 06(మనం న్యూస్) :** బలహీనవర్గాల వారికి మేలు జరిగేందుకు ఆర్థిక, సామాజిక, రాజకీయ, విద్య, ఉపాధి, వివరాల సేకరణకై ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇంటింటి కుటుంబ సర్వేను చేపట్టినదని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ, రంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ మంత్రి దుద్దీళ్ళ శ్రీధర్ బాబు తెలిపారు. బుధవారం శంకరపల్లి పట్టణంలోని తొమ్మిదో వార్డులో రాష్ట్ర ఐటీ శాఖ, పరిశ్రమల శాఖ, రంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ మంత్రి దుద్దీళ్ళ శ్రీధర్ బాబు, స్థానిక శాసన సభ్యులు కాలే యాదయ్య, జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డిలతో కలిసి సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం ఏదైనా నిర్ణయం తీసుకునే విధంగా ఒక ఆలోచన దృక్పథంతో ప్రణాళికలు సిద్ధం చేసుకుని సర్వేను ప్రారంభించిందని అన్నారు. ఈ సర్వే పై ఎలాంటి అపోహాలు పెట్టుకోవద్దని, ఎవరి రేషన్ కార్డులు తీయరని, ఇంకా వారి స్థితిగతుల వివరాలు సేకరించి అన్ని విధాల సహకారం అందించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో మున్సిపల్ మినహా 5344 మంది ఎన్యూమినేటర్లను నియమించడం జరిగిందని, ఒక్కో ఎన్యూమినేటర్ కి 150 గృహాలను కేటాయించామన్నారు. ఇంటింటి సర్వేలో భాగంగా ఈ నెల 6, 7, 8, తేదీలలో మూడు రోజుల పాటు ఇంటి గుర్తింపు కార్యక్రమం చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ నెల 9వ తేదీ నుండి సమగ్ర కుటుంబ వివరాల సేకరణ ప్రారంభమవుతుందని, గుర్తింపు చేసిన గృహాలకు స్టిక్కర్లు అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి కుటుంబాన్ని సామాజిక, ఆర్థికంగా మెరుగుపరచడమే ప్రభుత్వ ఉద్దేశమని అన్నారు. సామాజిక కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు,అందరు ఇంటింటి కుటుంబ సర్వే విజయవంతానికి అన్ని వర్గాల వారు సహకరించాలని మంత్రి కోరారు. అనంతరం రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి మాట్లాడుతూ సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ప్రారంభమైందని అన్నారు. ఒక్కో ఎన్యూమినేటర్ కి 150 గృహాలను కేటాయించామన్నారు. రానున్న మూడు రోజులు ఇంటి గుర్తింపు కార్యక్రమం చేపడతామని, గుర్తింపు చేసిన గృహాలకు స్టిక్కర్లు అందించడం జరుగుతుందని తెలిపారు. సర్వేలో భాగంగా ప్రజలు ఖచ్చితమైన సమాచారాన్ని తెలియజేయాలని, బలహీన వర్గాల అభ్యున్నతి కొరకై వివిధ సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి మరియు రాజకీయ అవకాశాలను మెరుగుపరచడానికి తగిన ప్రణాళికలు తయారు చేయడం, వాటిని అమలు చేయడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. దీనిలో భాగంగా ప్రతి ఎమ్యునరేటర్ ప్రతి ఇంటికి వెళ్లి ఇంట్లో ఎంతమంది ఉంటారు,వారి యొక్క ఆదాయ వివరాలు,ఎవరైనా విదేశాలలో ఉన్నారా, ప్రజా ప్రతినిధులుగా ఎవరైనా ఉన్నారా,వారి యొక్క ఫోన్ నెంబర్, ఆధార్ కార్డు వివరాలు వంటి 75 ప్రశ్నలకు వివరాలు సేకరిస్తున్నారన్నారు. ప్రజలు అందరూ ఇంటింటి సర్వేలో పాల్గొనాలని సూచించారు.సర్వేలో భాగంగా ఫారం నింపే సమయంలో ప్రజలు ఆధార్ కార్డు, రేషన్ కార్డ్ వంటి పత్రాలు అందుబాటులో ఉంచుకోవాలని అన్నారు. ఇండ్ల జాబితా తయారీ సందర్భంగా ఇంటిని సందర్శించినట్లుగా స్టిక్కర్ ను అతికించాలని తెలిపారు.అనంతరము మంత్రి అక్కడ ఉన్న మూడు ఇండ్ల జాబితాను సేకరించి సమాచారం సేకరించినట్లు స్టిక్కర్ను అతికించారు.ఈ సమావేశములో స్థానిక శాసనసభ్యులు కాలే యాదయ్య, జిల్లా గ్రంథాలయ చైర్మన్ మధుసూదన్ రెడ్డి, శంకర్ పల్లి మున్సిపల్ చైర్ పర్సన్ విజయలక్ష్మి,అడిషనల్ కలెక్టర్ ప్రతిమ సింగ్,సి పి ఓ సౌమ్య, డిపిఓ సురేష్ మోహన్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## లక్ష తో పాటు తులం బంగారం వెంటనే ఇవ్వాలి

- ప్రజలను కాంగ్రెస్ మోసం చేసింది
- ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి



**రంగారెడ్డి,నవంబర్ 06(మనం న్యూస్):** కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ లకు లక్ష రూపాయలతో పాటు తులం బంగారం ఇస్తానని కాంగ్రెస్ ఎన్నికల సమయంలో 100 రోజుల్లో అమలు చేస్తానని హామీ ఇచ్చి ప్రజల్ని మోసం చేసిందని మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అన్నారు. బుధవారము సరూర్నగర్ తాసిల్దార్ కార్యాలయంలో కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. అనంతరం సబిత ఇంద్ర రెడ్డి మాట్లాడుతూ 6 గ్యారంటీలను వంద రోజుల్లో అమలు చేస్తానని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం 11 నెలలు గడుస్తున్న ఇప్పటివరకు అమలు చేయలేదని విమర్శించారు. గత ప్రభుత్వంలో కేసీఆర్ తీసుకొచ్చిన కెసిఆర్ కిట్టు న్యూట్రిషన్ కిట్టు ఆపకుండా ఇవ్వాలని కోరారు. 44 లక్షల మంది రైతులకు రుణమాఫీ చేయాల్సి ఉంటే 22 లక్షల మందికే రుణమాఫీ చేసి అందరికీ చేశామని చెప్పుకుంటున్నారన్నారు. ప్రజా పాలన లో తీసుకున్న దరఖాస్తుల స్టేటస్ను ఇప్పటివరకు చెప్పలేదని అన్నారు. ప్రస్తుతం చేస్తున్న కులగలను పారదర్శకంగా చేయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నల్గొండ నుంచి పాదయాత్ర కాకుండా మూసీ నది ప్రారంభమయ్యే చోటు నుండి పాదయాత్ర చేయాలని సూచించారు. పేద ప్రజల ఇండ్ల మీదికి బుల్డోజర్ని పంపించి కూల్చివేయడం చాలా దారుణం అన్నారు. అనంతరం టిఆర్ఎస్ ప్రభుత్వంలో సరూర్నగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్మించిన నూతన భవనాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ రాధా ధీరేజ్ రెడ్డి, తాసిల్దార్ వేణుగోపాల్, డిప్యూటీ తాసిల్దార్ జంగయ్య, మహేశ్వరం నియోజకవర్గం టిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి మురుకుంట్ల అరవింద్ శర్మ, ఆర్.కె.పురం డివిజన్ అధ్యక్షుడు పెండ్యాల నగేష్, నియోజకవర్గ యూత్ లింగ్ మాజీ అధ్యక్షుడు లోకసాని కొండల్ రెడ్డి, నేలకొండ శ్రీనివాస్ రెడ్డి, ఎంఏ సాజిద్ వీరమల్ల రామ నర్సింహా గౌడ్, పెంబర్తి శ్రీనివాస్, కంచర్ల శేఖర్, ఋషి, రమేష్ కురుమ, స్వప్న రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## సెక్రటేరియట్‌లో మళ్లీ వాస్తు మార్పులు

**హైదరాబాద్, నవంబర్ 6(మనంన్యూస్):** తెలంగాణ సెక్రటేరియట్లో మళ్లీ వాస్తు మార్పు చేయాలని రేవంత్ సర్కార్ నిర్ణయించింది. కొత్త నిర్మాణాలను ప్రభుత్వం ఫైనల్ చేసింది.ఎన్టీఆర్ మార్గ్ ఎంట్రీ నుంచి సౌత్ ఈస్ట్ గేటు వరకు ఎదురుగా కొత్త రోడ్డు నిర్మాణం చేయనుంది. గేట్ నెంబర్ 3 కి ఎదురుగా హుస్సేన్ సాగర్ వైపు మరో కొత్త గేటును పెట్టనుంది.బాహుబలి గేట్లకు ఎదురుగా ఉన్న మెయిన్ గేటును పూర్తిగా తొలగించనున్నారు. హుస్సేన్ సాగర్ గేటు నుంచి ప్రవేశించి.. గేటు 3 నుంచి ముఖ్యమంత్రి బయటకు వెళ్లనున్నారు. మరో రెండు, మూడు రోజుల్లో గతంలో మూసిన ప్రధాన ద్వారాన్ని పూర్తిగా ప్రభుత్వం తొలగించనుంది. తెలంగాణ తల్లి విగ్రహం ప్రారంభం తేదీ నుంచే కొత్త గేటు అందుబాటులోకి రానుంది.కాగా, తెలంగాణ సచివాలయం భద్రత విధుల్లో తెలంగాణ స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ (టీజీఎస్పీఎఫ్) చేరిన సంగతి తెలిసిందే. తమ డిమాండ్ల సాధన కోసం తెలంగాణ స్టేట్ స్పెషల్ పోలీస్ (టీజీఎస్పీ) ఆందోళనలు చేస్తున్న నేపథ్యంలో సెక్రటేరియట్ భద్రత విధుల నుంచి టీజీఎస్పీని తప్పించి టీజీఎస్పీఎఫ్కి బాధ్యతలు అప్పగిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. సచివాలయం భద్రత కోసం ప్రస్తుతం 212 మంది టీజీఎస్పీఎఫ్ సిబ్బందిని పోలీసు ఉన్నతాధికారులు కేటాయించారు.

## పాఠశాల అభివృద్ధికి దాతల సహకారం అవసరం

- సిఐ భూపాల్ శ్రీధర్



**చేవెళ్ల,నవంబర్ 06(మనం న్యూస్) :** అంగడివాడిపాఠశాలల అభివృద్ధికి దాతల సహకారం ఎంతో అవసరమని సీఐ భూపాల్ శ్రీధర్ అన్నారు.చేవెళ్ల గ్రామ అంగన్వాడి కేంద్రంలో విద్యార్థులకు న్యాయవాది రామకృష్ణ సహకారంతో చేవెళ్ల సీఐ భూపాల్ శ్రీధర్ చేతుల మీదుగా బ్యాగులను పంపిణీ చేశారు. న్యాయవాది రామకృష్ణ ను సీఐ భూపాల్ శ్రీధర్ అభినందించారు. అనంతరం అంగన్వాడి పాఠశాల అభివృద్ధి కొరకు కృషి చేస్తానని రామకృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో ధవల్గారి శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ జర్నలిస్టు రాఘవేందర్, కాంగ్రెస్ యువ నాయకుడు పొట్ట ప్రశాంత్ పాల్గొన్నారు.

## ప్రజా ప్రభుత్వం కాదు రాబంధు ప్రభుత్వం...

- మాటలు కోటలు.... చేతలకెమో తూటలు
- ధాన్యమంతా దళారులపాలు
- బోనస్ ఇవ్వకుండా బోగస్ మాటలు
- ఇంకా సగం మందికి రుణమాఫీ కాలే
- మాజీమంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు



**సిద్దిపేట రూరల్, నవంబర్ 6(మనం న్యూస్):** కాంగ్రెసోళ్ల మాటలు కోటలు దాటుతున్నాయి... చేతులు మాత్రం గడప దాటడం లేదని, రైతుల ఉసురు పోసుకుంటూ కన్నీళ్లు పెట్టిస్తున్న కాంగ్రెస్ సర్కార్ రైతు ప్రభుత్వం కాదని, ముమ్మాటికీ రాబంధు ప్రభుత్వమేనని మాజీమంత్రి, సిద్దిపేట శాసనసభ్యులు తన్నీరు హరీష్ రావు అన్నారు. కల్లాలకు ధాన్యం వారం రోజుల నుండి వస్తున్నా ఇంకా ఐకేపి కేంద్రాలు ప్రారంభించే దశలోనే ఉన్నారంటే రైతుల పట్ల వీళ్లకున్న చిత్తశుద్ధి ఏంటో అర్థమవుతుందన్నారు. బుధవారంనాడు సిద్దిపేట రూరల్ మండలం రాఘవాపూర్ గ్రామంలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి రైతుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ పౌరసరఫరాల శాఖ మంత్రి 91 లక్షల మెట్రిక్ టన్నుల వడ్లు కొంటామని గొప్పలు చెప్పాడు తప్పితే ఇప్పటికీ ఐకేపి కొనుగోలు కేంద్రాలు ప్రారంభం కాలేదన్నారు. ఆరుగాలం కష్టించి పండించిన ధాన్యమంతా కొనుగోలు కేంద్రాలు లేక దళారులపాలవుతుందన్నారు. బోనస్ మాట దేవుడెరుగు... అసలు వడ్లు కొనే దిక్కే లేకుండా పోయారన్నారు. ఏ ఒక్క మంత్రి అయినా ఇప్పటి వరకు సెంటర్లకు వెళ్లి కొనుగోలు తీరును పరిశీలించారా అని ప్రశ్నించారు. రైతుల పట్ల చిత్తశుద్ధి ఉంటే వెనువెంటనే కొనుగోలు చేయాలని, కొనుగోలు చేసిన ధాన్యానికి 48 గంటల్లోపు రైతుల అకౌంట్లలో డబ్బులు వేయాలన్నారు. నాడు కేసీఆర్ సర్కార్ రైతుబంధు పైసలిచ్చి సకాలంలో ఎరువులిచ్చి పంట కోత రాకముందే కొనుగోలు కేంద్రాలు తెరిచి గన్నీ బ్యాగులు సమకూర్చి, మిల్లర్లకు అలాట్ మెంట్ ఇచ్చి రైతులకు ఏ గోస లేకుండా చేసిందని గుర్తు చేశారు. రేవంత్ రెడ్డివన్నీ బోగస్ మాటలేనని, రెండు లక్షల రుణమాఫీ అంటూ ఊదరగొట్టడం తప్పితే జరిగిందేమీ లేదని, రాఘవాపూర్ లోనే సగం మందికి రుణమాఫీ కాలేదన్నారు. ఒట్లేయడం, మాట తప్పడం... అయితే ఒట్లు... లేకుంటే తిట్లు తప్ప రేవంత్ కు మరేమీ చేతకాదన్నారు. ఇప్పటి కైనా వెనువెంటనే ధాన్యం కొనుగోలు చేయాలని, మాటిచ్చినట్టుగా ధాన్యానికి రూ.500 బోనస్ ఇవ్వాలని, రైతు భరోసాను వెంటనే రైతుల ఖాతాలకు మళ్లించాలని డిమాండ్ చేశారు. ఎద్దేడ్చిన ఎవుసం, రైతేడ్చిన రాజ్యం ఎప్పుడూ బాగుపడదని ఈ విషయం రేవంత్ సర్కార్ గుర్తు పెట్టుకుంటే బాగుంటుందన్నారు. రేవంత్ రెడ్డికి మాటలు ఎక్కువ చేతలు తక్కువ. సమయానికి ప్రభుత్వం వడ్లు కొనకపోవడంతో ధాన్యం దళారుల పాలయ్యింది అని హరీష్ రావు అన్నారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి 91 లక్షల మెట్రిక్ టన్నుల వడ్లు కొంటామని గొప్పలు చెప్పారు. కేసీఆర్ ఉన్నప్పుడు ప్రతి గింజ కొన్నారు. ఇప్పుడు మాత్రం ధాన్యం కొనే నాధుడే లేడు. నెల రోజులైనా వడ్లు కొనడానికి ప్రభుత్వం ముందుకు రావడం లేదు. రేవంత్ రెడ్డి తప్పిదం వల్ల రైతులు దళారులకు అమ్ముకుని తీవ్రంగా నష్టపోతున్నారు. ఇక సీఎం రేవంత్ కి అడ్వాన్స్ హ్యాపీ బర్త్ డే అని చెప్పిన హరీష్ రావు.. బర్త్ డే రోజు యదాద్రికి వెళ్తున్న సీఎం రేవంత్ ఇచ్చిన మాట తప్పినందుకు ముక్కు నెలకు రాయాలి. పాలకుడే పాపత్ముడైతే ఆ రాజ్యానికి అరిష్టం. ఇది రైతు ప్రభుత్వం కాదు రాబందుల ప్రభుత్వం. వానాకాలం, యాసంగి కి సంబంధించిన రైతు బంధు డబ్బులు వెంటనే ఇవ్వాలి. రుణమాఫీ ఆగస్ట్ 15 లోపు చేస్తానని రేవంత్ ప్రతి ఒక్క దేవునిపై ఒట్టుపెట్టారు అని హరీష్ రావు అన్నారు.


## సభ్యత్వ నమోదుకు ప్రజల నుండి విశేష స్పందన



**రంగారెడ్డి,నవంబర్ 06(మనం న్యూస్):** బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ప్రజల నుండి విశేష స్పందన లభిస్తుందని బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు ఆనంద్ గౌడ్, ఆర్.కె.పురం డివిజన్ కార్పొరేటర్ రాధా ధీరజ్ రెడ్డి అన్నారు. బుధవారము ఆర్కే పురం డివిజన్లో బిజెపి రాష్ట్ర ఓబిసి మోర్చా అధికార ప్రతినిధి బిబిఆర్ వేణు, బిజెపి గీతా సెల్ కో కన్వీనర్ కిరణ్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందన్నారు. ప్రజలు ముందుకొచ్చి స్వచ్ఛందంగా సభ్యత్వం తీసుకుంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పిట్ట ఉపేందర్ రెడ్డి, బుక్క రమేష్, ముంత రాములు, వెంకట్ రెడ్డి, శ్రీనివాస్, జనార్ధన్ ,సైదయ్య ,రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారికి అరుదైన వ్యాధి

## బోన్ మారో మార్పిడి • ఆపన్న హస్తం కోసం తల్లిదండ్రుల ఎదురుచూపులు





**కరీంనగర్ బ్యూరో,నవంబర్6 (మనంన్యూస్)** బుడి బుడి అడుగులతో అల్లరి చేయాల్సిన ఆ చిన్నారికి అరుదైన వ్యాధి బారిన పడింది. పాపపై పంచ ప్రాణాలు పెట్టుకున్న తల్లిదండ్రులకు కంటిమీద కునుకులేకుండా చేస్తోంది. పాపను కాపాడుకునేందుకు లక్షల్లో ఖర్చవుతుందని కన్నీరు పెట్టుకుంటున్నారు. వివరాల్లోకి వెళితేకరీంనగర్ జిల్లా గంగాధర మండలం తాడిజెర్ల గ్రామానికి చెందిన శ్రీరామ్ సంతోష్, రమ్యశ్రీ దంపతులకు ఒక కొడుకు, కూతురు. కూతురు దియా కు 4 సంవత్సరాల వయసు. కాగా పుట్టిన 11 నెలల వయసులోనే అరుదైన ఎస్ఎల్ ఈ అనే వ్యాధి బారిన పడిందని వైద్యులు నిర్ధారించారు. మొదట్లో కాలి బొటన వేలిపై చిన్న చిన్న రాసెస్ రావడంతో కరీంనగర్ లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స కోసంతీసుకువెళ్లామని, వైద్యులు న్యూట్రిషన్ ప్రాబ్లం అన్నారని, మందులు వాడినప్పటికి పాప కోలుకోలేదని తెలిపారు.పాపకు చిన్న దెబ్బ తగిలినా అల్లాడిపోయే ఆ తల్లిదండ్రులు బిడ్డకు చర్మంపై రాషెస్ లా రావడంతో చికిత్స కోసం వైద్యులను సంప్రదించారు. ఇది అరుదైన వ్యాధి అని వారు తేల్చడంతో కన్న పేగు తల్లడిల్లిపోతుంది. పాప బతకాలంటే బోన్ మారో మార్పిడి తప్ప వేరే మార్గం లేదనడంతో కన్నవారి గుండె ఆగినంత పనైంది. ఓ వైపు చావుబతుకుల్లో చిన్నారి ప్రాణం, ఇంకోవైపు రూ.50 లక్షలు ఎవర్ని అడగాలి.. ఏం చేయాలో పాలుపోని నిస్సహాయ స్థితిలో విలపిస్తున్నారు. ఆ చిన్నారి తల్లిదండ్రులు. వ్యాధి చికిత్స కోసం గత నాలుగేళ్లుగా తిరగని ఆసుపత్రి లేదు. తోటి పిల్లల్లా తన పాప సంతోషంగా గడపాలని ఉన్నదంతా అమ్మినా వైద్యానికి సరిపోదని అవేదన చెందుతున్నారు. వ్యవసాయాన్నే వృత్తిగా చేసుకునే తమ కుటుంబానికి ఇప్పుడు పాప సంరక్షణ భారంగా మారిందని తల్లిదండ్రులు బాధపడుతున్నారు. క్రమంగా రాషస్ తీవ్రత పెరిగి మొఖంపై, నోటిలో సైతం రావడం, రక్తం కారడంతో పాటు దుర్వాసన కూడా వచ్చేదని, మందులకు తగ్గక పోవడంతో రాషేస్ తీవ్రత శరీరానికి మొత్తం పాకిందని పాప తల్లిదండ్రులు కన్నీరు పెట్టుకుంటున్నారు.

డాక్టర్ల సలహాతో చికిత్స కోసం హైదరాబాద్‌లోని ప్రముఖ హాస్పిటల్ కి వెళ్తే... అక్కడ బయాప్సీ టెస్ట్ కోసం నేషనల్ ల్యాబ్ కి పంపించారని, రిపోర్టులో అరుదైన వ్యాధిగా గుర్తించారని, దేశంలోనే ఇది మొదటి కేసుగా గుర్తించారని అన్నారు. ప్రస్తుతానికి పాపకు ప్లాస్మా ను అవసరానికి ఇప్పిస్తున్నట్లు తెలిపారు. ఇది తాత్కాలిక ఉపశమనం కలిగించే అవకాశం కావడం, ఖర్చుతో కూడుకున్నది కావడంతో తనకున్న భూమిని అమ్మినా తన చిన్నారి వైద్యానికి సరిపోదని అవేదన చెందుతున్నారు.

బోన్ మ్యారో ట్రాన్స్ ప్లాంటేషన్ ముందు పాపకు ఇంకో టెస్టు చేయాలి హెచ్ ఎల్ ఏ టెస్ట్ కోసం అని ప్రయత్నాలు చేశారు అది 50శాతం మాత్రమే మ్యాచ్ అయింది దాంతో ఇంట్లో ఉన్న బాబుది చేయగా మ్యాచింగ్ దొరికింది. ట్రీట్మెంట్ కు కావాలి పాప ట్రీట్మెంట్ కు సుమారుగా 42.50 లక్షలు ఖర్చు అవుతుందని డాక్టర్లు చెప్పారు. పాపను ఆదుకోవాలని చిన్నారి దియాకు కాపాడాలని కన్నీరు మున్నీరవుతూ పాపను కాపాడండి అంటూ వేడుకుంటున్నారు. బోన్ మ్యారో ప్లాంటేషన్ ట్రీట్మెంట్ కు ప్రభుత్వం, ఉన్నతాధికారులు తమ పాపని ఆదుకోవాలని అర్థిస్తున్నారు తల్లిదండ్రులు. మానవతావాదులు ఈ నంబర్ల ద్వారా 9533519033, 7095637587 ఫోన్ పే ,గూగుల్ పే ద్వారా సహాయం చేసి తమ పాపను ఆ వ్యాధి బారినుండి కాపాడాలని వేడుకుంటున్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి జన్మదినశుభాకాంక్షలు



**వీణవంక-నవంబర్6 (మనంన్యూస్)** ఈ నెల 8న తెలంగాణ రాష్ట్రముఖ్యమంత్రి అనుముల రేవంత్‌రెడ్డి జన్మదినము సందర్భంగా మండలంలోని రెడ్డిపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జున్నూతుల మధుకర్‌రెడ్డి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దశాబ్దకాలం తరువాత రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తెచ్చి అనేక సంక్షేమపథకాలు అమలు చేస్తున్నారని ఆయన సారథ్యంలో రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## ప్రణాళిక బద్ధంగా విద్యనభ్యసించాలి



• ఆర్ జె డి సత్యనారాయణ రెడ్డి

**సైదాపూర్ నవంబర్ 6(మనం న్యూస్)** పాఠశాలల్లో విద్యార్థులు ప్రణాళికబద్ధంగా విద్యనభ్యసించి రాబోయే 10వ తరగతి పరీక్షల్లో మెరుగైన ఉత్తీర్ణత సాధించాలని ఆర్జేడి సత్యనారాయణ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం సైదాపూర్ మండలంలోని వెన్నంపల్లి, ఎక్లాస్ పూర్ ప్రాథమిక, ఉన్నత పాఠశాలలను ఆయన ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలల్లో విద్యార్థుల హాజరు, ఎఫ్ ఎల్ ఎన్, లిప్, మధ్యాహ్న భోజనం, ఉపాధ్యాయుల టైం టేబుల్, తరగతుల వారీగా విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు. ఎక్లాస్పూర్ హైస్కూల్లో విద్యార్థులను గణితం ఫిజికల్ సైన్స్ కు సంబంధించి పలు ప్రశ్నలు అడిగి సమాధానాలు రాబట్టారు.. తదనంతరం ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులచే తెలుగు ఇంగ్లీష్ రీడింగ్ చేపించారు. పిల్లల అభ్యసన ప్రక్రియలో తల్లిదండ్రులను భాగస్వామ్యం చేయాలని అన్నారు. ఈ సందర్శనలో ఆయన వెంట మండల విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి వెన్నంపల్లి, ఎక్లాస్ పూర్ ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు రాయిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కట్టా రవీంద్ర చారి ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.



జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

## ప్రాణాపాయ సమయంలో సిపి ఆర్ ఫస్ట్ ఎయిడ్

**రాజన్నసిరిసిల్ల, నవంబర్6 (మనంన్యూస్)** ప్రమాదం జరిగిన వ్యక్తికి వెంటనే ప్రథమ చికిత్స అందించడం సామాజిక బాధ్యతగా తీసుకోవాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహజన్ తెలిపారు,జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో బుధవారం రోడ్ సేఫ్టీ విలేజ్ కమిటీలో భాగంగా ప్రధాన రహదారులకు అనుకోని ఉన్న దుకాణాలు,హోటల్లు, పంక్చర్ షాప్,పెట్రోల్ పంపులు నడిపే వారికి సిపిఆర్ ఫస్ట్ ఎయిడ్ శిక్షణ, ఫస్ట్ ఎయిడ్ కిట్స్ పంపిణి చేశారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ అఖిల్ మహజన్ మాట్లాడుతూ ప్రస్తుత రోజుల్లో ప్రమాధాలు జరిగిన సందర్భాల్లో ప్రథమ చికిత్స సమయానికి అందక చాలా మంది మరణిస్తున్నరని, ఏదైనా ప్రమాదం సంభవించినప్పుడు గోల్డెన్ అవర్ ఉంటుందని ఆ గోల్డెన్ అవర్(గంట) సమయంలో సాధ్యమైనంత వరకు కష్టపడి ఆ వ్యక్తిని బతికించవచ్చని తెలిపారు.ప్రమాదాలు జరిగినప్పుడు క్షతగాత్రులకు ప్రథమ చికిత్స అందించడం, హాస్పిటల్ కి తరలించి వారి ప్రాణాలు కాపాడడం ముఖ్యమని తెలిపారు.సోషల్ మీడియాలో చూసి ప్రమాధాలు జరిగినప్పుడు సీపీఆర్, ప్రథమ చికిత్స చేస్తున్నారని దానివలన ఎక్కువ ప్రమాధాలు జరిగే అవకాశం ఉంటుందని తెలిపారు అంతే కాకుండా ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో సిపిఆర్ ఫస్ట్ ఎయిడ్ శిక్షణ ఇవ్వడం జరుగుతుదని ఆయన తెలిపారు. అలాగే రోడ్డు ప్రమాధాలు జరిగిన సమయాల్లో, స్ప ృహ తప్పి పడిపోయిన సందర్భాల్లో, ఎండ దెబ్బ తగిలిన సందగర్భాల్లో,పాము కాటుకు గురైన సందర్భాలో, గుండె పోటు వచ్చిన సందర్భాలో ఎలాంటి ప్రథమ చికిత్సలు అందించాలని రెనే హాస్పిటల్ కరీంనగర్, శ్రీ లక్ష్మి నరసింహ హాస్పిటల్ సిరిసిల్ల నుండి వచ్చిన వైద్య నిపుణులు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. ఫస్ట్ ఎయిడ్ కిట్స్ అందించిన అశ్విని హాస్పిటల్ ఎల్లారెడ్డిపేట్, అమృత హాస్పిటల్ వేములవాడ, రెనే హాస్పిటల్ కరీంనగర్, శ్రీ లక్ష్మి నరసింహ హాస్పిటల్ వారిని జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ చంద్రయ్య, డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, ప్రభుత్వ హాస్పిటల్ సూపరింటెండెంట్ వసంత్ డాక్టర్ అరవింద్, ఎండి ఫిజీషియన్ గ్యాస్ట్రో డాక్టర్ చాగంటి లక్ష్మణ్, డాక్టర్ ఎండి జనరల్ క్రిటికల్ కేర్ డాక్టర్ వినయ్ కుమార్, త్రీని హాస్పిటల్ సి పి ఆర్ టీం డాక్టర్ లతీష్ రెడ్డి ప్రొఫైల్ కుమార్ ప్రవీణ్, సిఐ లు కృష్ణ,మొగిలి,శ్రీనివాస్, వీరప్రసాద్, వెంకటేశ్వర్లు, ఆర్.ఐ లు యాదగిరి, మధుకర్, రమేష్, ఎస్ఐ లు పాల్గొన్నారు.

## క్రీడలతో స్నేహ సంబంధాలు పెంపొందుతాయి

• క్రికెట్ పోటీలను ప్రారంభించిన డాక్టర్ సత్యనారాయణ రెడ్డి



**శంకరపట్నం, నవంబర్ 6 (మనం న్యూస్)** క్రీడల ద్వారా స్నేహ సంబంధాలు పెంపొందుతాయని కరీంనగర్ ఆదర్శ హాస్పిటల్ డాక్టర్ కరివేద సత్యనారాయణ అన్నారు. శంకరపట్నం మండలం తాడికల్ గ్రామంలో చింతగుట్ట గ్రామానికి చెందిన సంఘ సమాజ సేవకర్త చిరస్మరణీయులు కరివేద సదాశివరెడ్డి స్మారక క్రికెట్ టోర్నమెంట్ ను బుధవారం డాక్టర్ కరివేద సత్యనారాయణ రెడ్డి ప్రారంభించి మాట్లాడుతూ తన తండ్రి కరివేద సదాశివరెడ్డి ప్రోత్సాహంతో తన ఆశయ సాధనతో డాక్టర్ వృత్తి చేపట్టానని తెలిపారు, సమాజ సేవలో పాల్గొని ప్రజలకు వైద్యం అందించే దిశగా తన వంతు సహకారం చేస్తున్నట్లు తెలిపారు. తన తండ్రి చిరస్మరణీయులని సమాజ సేవలో పాల్గొని ప్రజలకు ఎల్లప్పుడు నేనున్నాను అని సంఘ సేవతో పాటు ఆపదలో ఉన్న వారిని ఆదుకొని ఆర్థిక సహాయం చేసే వారిని తెలిపారు, ఆయన జ్ఞాపకార్థం తాడికల్ గ్రామీణ క్రీడా మైదానంలో క్రికెట్ పోటీలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు, ఈ క్రికెట్ టోర్నమెంట్ లో 24 టీంలు పాల్గొన్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి టీపీసీ సభ్యులు బత్తిని శ్రీనివాస్ గౌడ్, అనంతరెడ్డి, శ్రీధర్ రెడ్డి, కీసర సంపత్, దుర్గపు తిరుపతి, క్రీడాకారులు పాల్గొన్నారు.



## పరామర్శ..

**వీణవంక-నవంబర్6 (మనంన్యూస్)** మండలంలోని చల్లూరు గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు తాండ్ర లక్ష్మణ్ కుమారుడు శ్రీహాస్ మంగళవారం కరీంనగర్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. బుధవారం మృతుని స్వగ్రామంలో వారి భౌతికకాయాన్ని టీపీసిసిసభ్యులు పత్తి క్రిష్ణారెడ్డి సందర్శించి పూలమాల వేసి ఘన నివాళులర్పించి మృతికి గల కారణాలను మృతుడు తండ్రి లక్ష్మణ్ అడిగి తెలుసుకున్నారు.వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని ఆయన భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు సాహెబ్‌హుస్సేన్, పార్టీ సీనియర్ నాయకులు నల్లకొండాల్‌రెడ్డి,జున్నూతుల మధుకర్‌రెడ్డి, ఆలె మధుసూదన్, కంకణాల జగదీశ్వర్‌రెడ్డి, గడ్డం కుమార్,నారాయణదాస్ తదితరులు పాల్గొన్నారు.


## మహిళల రక్షణే షీ టీమ్స్ ప్రధాన లక్ష్యం



• షీ టీమ్స్ ఇన్ స్పెక్టర్ శ్రీలత

**కరీంనగర్ క్రైమ్, నవంబర్ 6 (మనం న్యూస్)** మహిళలు,యువతులు,బాలికలు ఆకతాయిల వలన లేదా మరే విధమైన వేధింపుల వలన గానీ ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లయితే నిర్భయంగా పోలీసులను సంప్రదించవచ్చని మహిళ పోలీసు స్టేషన్ / షీ టీమ్స్ ఇన్స్పెక్టర్ శ్రీలత తెలిపారు.కరీంనగర్ కమీషనరేట్ లో మహిళల రక్షణ కోసం షీటీమ్స్,యాంటీ ఉమెన్ ట్రాఫికింగ్ టీంలు పనిచేస్తున్నాయని తెలిపారు. విద్యార్థినులు,మహిళలు అన్యాయానికి గురైనప్పుడు భయపడొద్దని, ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేస్తే నిందితులపై చర్యలు తీసుకుంటామన్నారు. కళాశాల, పాఠశాలల విద్యారినీలు ర్యాగింగ్, ఈవ్ టీజింగ్ లకు గురైనా, మహిళలు పని చేసే ప్రదేశాల వద్ద వేధింపులకు గురైనా,బాలికలపై ఎవరైనా లైంగిక వేధింపులకు పాల్పడినా వెంటనే నిర్భయంగా షీ టీమ్ పోలీసులను ఆశ్రయిస్తే సత్వర న్యాయం చేకూరుస్తామని ఇన్స్పెక్టర్ శ్రీలత తెలిపారు. షీటీమ్స్ ద్వారా కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈ అవగాహనా కార్యక్రమాల్లో మహిళలు, సామాజిక మాధ్యమాలైన ఫేస్బుక్, వాట్సాప్, ఇన్స్టాగ్రామ్ వినియోగంలో జాగ్రత్తలు వహించాలని, వాటిలో ఫొటోలు, వీడియోలు పోస్టుచేసే సమయంలో వ్యక్తిగత భద్రతకు సంబంధించి అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.నేరుగా సంప్రదించలేని వారు 8712670759 ఫోన్ నంబరుకు లేదా డయల్ 100కు ఫోన్ చేసి సమాచారం అందించాలని వారి వివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు..జిల్లా వ్యాప్తంగా షీటీమ్స్ సెప్టెంబర్ మాసంలో అందిన ఫిర్యాదులలో , 5 క్రిమినల్ కేసులు నమోదు చేశామని, 11 మందికి వారి కుటుంబ సభ్యుల సమక్షంలో కౌన్సిలింగ్ నిర్వహించామని ఇన్స్పెక్టర్ తెలిపారు. వివిధ స్కూళ్లో,కాలేజీలలో,పబ్లిక్ ప్రదేశాలలో, హుజరాబాద్, కరీంనగర్ పోలీసు హెడ్ క్వార్టర్స్ నందు అమరవీరుల వారోత్సవాలలో భాగంగా విద్యార్థినులకు ఏర్పాటు చేసిన ఓపెన్ హౌస్ కార్యక్రమంలో షీ టీమ్ స్టాల్ ఏర్పాటు చేసి దాదాపు 5000 విద్యార్థినులకు అవగాహనా కల్పించామన్నారు. 65 హాట్స్పాట్ నిఘా వుంచాగా 5 పోకిరిలను రెడ్ హ్యాండెడ్ గా పట్టుకొని వారి కుటుంబ సభ్యుల ముందు కౌన్సిలింగ్ నిర్వహించామన్నారు. ఒంటరిగా ప్రయాణిస్తున్న వారు తెలంగాణ పోలీసు వారిచే జారీ చేయబడిన టిసేప్ ఆప్ వినియోగించుకోవాలని, మీ ప్రయాణంలో భరోసా ఇస్తుందని తెలిపారు.

## నిరుపేదకు అండగా నిలిచిన ప్రభుత్వ విప్ ఆది


VEMULA SRINIVASULU, LLM., MBA., O.S.D. TO CHIEF MINISTER GOVERNMENT OF TELANGANA

CHIEF MINISTER'S OFFICE

**వేములవాడ రూరల్, నవంబర్ 7(మనం న్యూస్)** వేములవాడ రూరల్ మండలం హన్మజిపేట గ్రామానికి చెందిన మంజుల అనారోగ్య సమస్యతో అత్యవసర చికిత్స అవసరం ఉన్నదని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కీ తెలుపగా తక్షణమే స్పందించి నిమ్స్ ఆసుపత్రిలోని వైద్య సిబ్బందితో మాట్లాడి మెరుగైన చికిత్స అందించవలసిందిగా ఆదేశిస్తూ, ప్రభుత్వం నుండి ఆర్థిక సహాయంగా వెంటనే వైద్య ఖర్చులకు రూ. 2.50లక్షలు మంజూరు చేపించారు. ఎల్ఓసి మంజూరు చేయించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ వారి కుటుంబ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి




• సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ ఏసీపీ నర్సింహా రెడ్డి

**కరీంనగర్ క్రైమ్, నవంబర్ 6 (మనం న్యూస్)** సైబర్ జాగృతి దివస్ సందర్భంగా కరీంనగర్ భగత్ నగర్ లోని బృందావన్ గార్డెన్ నందు బుధవారం సిటిజెన్ రిటైర్డ్ ఉద్యోగులకు సైబర్ నేరాల పట్ల అవగహన కార్యక్రమం నిర్వహించామని కరీంనగర్ సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్.ఓ. ఏసీపీ నర్సింహా రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో పలు శాఖల నుండి పదవి విరమణ పొందిన ఉద్యోగులు దాదాపు 100 మంది వరకు పాల్గొన్నారన్నారు ఈ సందర్భంగా ఏసీపీ మాట్లడుతూ ఇటీవల కాలంలో రోజు రోజుకీ పెరిగిపోతున్న సైబర్ నేరాలను అరికట్టేందుకు ప్రతి ఒక్కరు సైబర్ నేరాలు జరిగే తీరుపట్ల అవగాహనా కలిగివుండాలని అన్నారు. చాలా వరకు ప్రజలు అవగాహనారాహిత్యం వల్లే అపరిచితుల ఫోన్ కాల్స్ మరియు మెసేజ్ లకు స్పందించి వారి ఖాతాల్లో గల డబ్బును కోల్పోతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యంగా డిజిటల్ అరెస్ట్ , ఆన్లైన్ నందు జరిగే మోసాలు, వాయిస్ క్లోనింగ్ ద్వారా సైబర్ నేరగాళ్లు ప్రజలను ఏమార్చి ఖాతాల్లో గల డబ్బును దొంగిలించే విధానాలపై అవగాహనా కల్పించామన్నారు. వీటిని అడ్డుకోవాలంటే సైబర్ నేరగాళ్లు నిత్యం మారుస్తున్న పంథాలపై ఎప్పటికప్పుడు అవగాహన పెంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ మాజీ ఎం ఎల్ ఏ మోహన్ రెడ్డి, రిటైర్డ్ మాజీ పోలీస్ అసోసియేషన్ అధ్యక్షులు హరిప్రసాద్, రిటైర్డ్ ఉద్యోగ సంఘాల నుండి మోహన్ రెడ్డి , కేశవ రెడ్డి, రిటైర్డ్ డిఫెన్స్ అధికారి మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర కుటుంబ సర్వేకు ప్రజలు సహకరించాలి

• జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



**కరీంనగర్ బ్యూరో, నవంబర్ 6 (మనం న్యూస్)** సమగ్ర కుటుంబ సర్వేకై ఇండ్లకు వచ్చే ఎన్యుమరేటర్లకు ప్రజలు సహకరించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి కోరారు.బుధవారం జిల్లాలోని పలు ప్రాంతాల్లో ఇళ్లకు స్టిక్కరింగ్ అంటించే ప్రక్రియను కలెక్టర్.. అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ (స్థానిక సంస్థలు), ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్ పరిశీలించారు.తిమ్మాపూర్ మండలం మహాత్మా నగర్ గ్రామపంచాయతీలోని ఆరో వార్డులో, చిగురుమామిడి మండలం రేగొండ పంచాయతీ పరిధిలోని పెద్దమ్మపల్లి గ్రామంలోని 13వ వార్డులో.. చిగురుమామిడి మండల కేంద్రంలోని పదోవార్డులో ఇళ్లకు స్టిక్కరింగ్ అంటించే ప్రక్రియను పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఇంటింటి సర్వే సందర్భంగా సేకరించిన వివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుందని, ఎవరికీ సమాచారాన్ని వెల్లడి చేయడం జరగదని, అందువల్ల ప్రజలు వివరాలు ఇచ్చే విషయంలో ఆందోళన చెందాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. సర్వే కోసం వచ్చిన ఎన్యుమరేటర్లకు సరైన సమాచారాన్ని ఇచ్చి సహకరించాల్సిందిగా కోరారు. రాష్ట్ర ప్రభుత్వం సామాజిక ,ఆర్థిక, విద్య ,ఉపాధి, రాజకీయ ,కుల సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేకు చాలా ప్రాధాన్యత ఇస్తున్నదని, అందువలన తప్పు సమాచారం ఇవ్వకుండా సరైన సమాచారాన్ని ఇస్తే భవిష్యత్తులో ఈ సమాచారం ఉపయోగపడేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు .ఇంటింటి సర్వే కార్యక్రమంలో భాగంగా జిల్లా వ్యాప్తంగా ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లకు శిక్షణ ఇవ్వడం జరిగిందని ,ఈనెల 6 నుండి 8 వరకు ఇండ్లను సందర్శించి ఇండ్ల జాబితాను రూపొందించడం జరుగుతుందని, అనంతరం సర్వేకు ప్రభుత్వం రూపొందించిన సుమారు 75 కాలంలలో వివరాల సేకరణ చేపట్టడం జరుగుతుందని చెప్పారు. ప్రజలు ఆధార్ కార్డు, రేషన్ కార్డు, ధరణి పట్టాదారు పాస్ బుక్ వంటివి సిద్ధంగా ఉంచుకుని ఎన్యుమరేటర్లకు అందుబాటులో ఉండి సమాచారం ఇచ్చి సహకరించాలని సూచించారు . సర్వే ఫారంలో ఎన్యుమరేటర్లు ఎట్టి పరిస్థితులలో తప్పులు నింపవద్దని, ఏవైనా సందేహాలు ఉంటే సూపర్వైజర్లు, లేదా మున్సిపల్ కమిషనర్, ఎంపీడీవోలను సంప్రదించి నివృత్తి చేసుకోవాలన్నారు. ఇండ్ల జాబితా తయారీ సందర్భంగా ఇంటిని సందర్శించినట్లుగా స్టిక్కర్ అతికించాలని చెప్పారు. సర్వే ఫారం లో పూర్తి వివరాలను నింపాలని , ప్రతి ఇంటికి వెళ్లి సేకరించిన డేటాను ఆన్లైన్ చేయడం జరుగుతుందని తెలిపారు.సర్వే విషయంలో అనుమానాలు ఉంటే అధికారులను సంప్రదించి నివృత్తి చేసుకోవాలని సూచించారు.సర్వేకు అవసరమైన వివరాలను అందుబాటులో ఉంచుకోవాలని యజమానులకువివరించి చెప్పాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ ఎంపీడీవో టి. విజయ్ కుమార్, తహసీల్దార్ కె. విజయ్ కుమార్, కార్యదర్శి శ్రీవాణి, చిగురుమామిడి ఎంపీడీవో మధుసూదన్, ఆర్ఐ సంతోష్, కార్యదర్శులు అజయ్ కుమార్, రమేష్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# కుల గణనతోనే బడుగు బలహీనవర్గాల అభ్యున్నతి

- దామోదర్ రాజనర్సింహ, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి
- స్వాతంత్రం వచ్చాక దేశంలోనే మొదటిసారి కుల గణన
- కొండా సురేఖ, రాష్ట్ర అటవీదేవాదాయ శాఖ మంత్రి
- సమగ్ర కుటుంబ సర్వేను పరిశీలించిన మంత్రులు




**సంగారెడ్డి, నవంబర్ 6 (మనం న్యూస్ ప్రతినిధి):** సమగ్ర కుటుంబ సర్వేతో బడుగు బలహీన వర్గాలు సామాజికంగా ఆర్థికంగా రాజకీయపరంగా అభివృద్ధి చెందుతాయని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, అటవీ, పర్యావరణ, దేవాలయ శాఖ మంత్రి కొండా సురేఖ లు అన్నారు. బుధవారం ప్రారంభమైన సమగ్ర కుటుంబ సర్వే సంగారెడ్డి పట్టణం విద్యానగర్ కాలనీలో ని వార్డు నెంబర్ 31 లో మంత్రి కొండా సురేఖతో కలిసి మంత్రి దామోదర్ రాజనర్సింహ పరిశీలించారు. పటాన్చెరువు మండలం చిట్కుల్ గ్రామంలో మంత్రి కొండా సురేఖ, ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడారు. స్వాతంత్రం వచ్చాక దేశంలోనే మొట్టమొదటిసారి తెలంగాణ ప్రభుత్వం సామాజిక ,ఆర్థిక ,విద్య, ఉపాధి, రాజకీయ , కుల గణన కార్యక్రమం చేపట్టిందని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ తెలిపారు. స్వతంత్రం రాకముందు బ్రిటిష్ ప్రభుత్వం దేశంలో 1831లో కులగణన కార్యక్రమం నిర్వహించిందన్నారు. స్వతంత్రం వచ్చాక ఈ ప్రభుత్వం కొలగలనని చేపట్టలేదు అన్నారు. భారత్ జూడో యాత్రలో రాహుల్ గాంధీ ఇచ్చిన హామీ మేరకు, గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా కుల గణన కార్యక్రమం చేపట్టిందన్నారు. నెల రోజుల లోపే ఈ సర్వే పూర్తికానున్నట్లు తెలిపారు . 29 రాష్ట్రాలలో తెలంగాణ రాష్ట్రము ఆదర్శంగా నిలవాలని అన్నారు . 150 కుటుంబాలకు ఒక ఎన్యుమరేటర్ను నియమించి కుల గణన కార్యక్రమం చేపట్టినట్లు సంగారెడ్డి జిల్లాలో సుమారు నాలుగు లక్షల పైచిలుకు కుటుంబాలు కు సర్వే నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సర్వేలో 55 అంశాలకు సంబంధించి 75 ప్రశ్నల ను వివిధ కోట రూపంలో ఎన్యుమరేటర్లు నమోదు చేయనున్నట్లు తెలిపారు. ఈ సర్వే ద్వారా కులగనలతో పాటు ఆయా కుటుంబాల సామాజిక ఆర్థిక రాజకీయ పరిస్థితులు సేకరించనున్నట్లు తెలిపారు. ఈ సర్వే ద్వారా ప్రభుత్వానికి క్షేత్రస్థాయిలో పరిస్థితులు రాష్ట్రంలో కులాలవారీగా జనాభా వారి ఆర్థిక రాజకీయ పరిస్థితులు తెలుసుకునే అవకాశం ఏర్పడుతుందన్నారు ఈ సర్వేలో కులంతో పాటు ఉపకులం కూడా నమోదు చేయనున్నట్లు తెలిపారు. స్వాతంత్రం వచ్చినప్పటి నుండి ఇప్పటివరకు కుల గణన జరగకపోవడంతో బడుగు బలహీన వర్గాల ప్రజలు ఆర్థికంగా రాజకీయపరంగా సామాజికపరంగా నష్టపోతున్నారని అన్నారు. కుల గణన చేసి జనాభా ప్రాతిపదికన ఆర్థిక సామాజిక పరిస్థితుల ఆధారంగా అట్టడుగు వర్గాల అభివృద్ధికి నిధులు కేటాయించాలని ఎన్నో రోజులుగా ప్రజలు కుల సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నప్పటికీ గత ప్రభుత్వాలు పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. సుమారు 55 అంశాలకు సంబంధించి సర్వే జరుపనున్నట్లు తెలిపారు. ఈ సర్వేలో కులాలవారీగా ,మతాలవారీగా ,కుటుంబాల ఆర్థిక, రాజకీయ, సామాజిక ,స్థితిగతులను ప్రభుత్వం తెలుసుకొని వారి అభివృద్ధి కోసం సంక్షేమ పథకాలు చేపట్టనున్నట్లు తెలిపారు. సమాచారమంతా గోపంగా ఉంటుందన్నారు .సామాజిక లెక్క సరిగా ఉంటే ,మన హక్కులను మనమే పొందవచ్చని తెలిపారు . సర్వే ద్వారా అన్నిసామాజిక వర్గాలకు సమన్యాయం అందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టిఎస్ఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి, జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి , అదనపు కలెక్టర్ లు చంద్రశేఖర్ ,మాధురి , సంబంధిత జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సిఎస్ఆర్ నిధులతో బస్సులు కొనుగోలు

- బస్సును ప్రారంభించిన మంత్రులు కొండా, దామోదార



**సంగారెడ్డి, నవంబర్ 6 (మనం న్యూస్ ప్రతినిధి):** సంగారెడ్డి జిల్లా మెడికల్ కళాశాలకు సిఎస్ఆర్ నిధులతో ఒంగోలు చేసిన బస్సును బుధవారం నా డు రాష్ట్ర దేవాదాయక అటవీ పర్యావరణ శాఖ ఉమ్మడి మెదక్ జిల్లా ఇంచార్జ్ కొండా సురేఖ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ప్రారంభించారు ఈ బస్సు అందుబాటులో రావడం వల్ల మెడికల్ విద్యార్థుల రవాణా సౌకర్యం మెరుగుపడుతుందని ఇది విద్యార్థుల ప్రయాణ సౌలభ్యానికి తోడ్పడుతుందని మంత్రులు తెలిపారు. సి ఎస్ ఆర్ నిధులు వినియోగించడం ద్వారా గ్రామీణ ప్రాంతాలకు మెడికల్ కళాశాల సేవలు విస్తరించడానికి ఒక గొప్ప అవకాశం ఏర్పడుతుందని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో టిఎస్ఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి సంగారెడ్డి జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ గీతామాధురి సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ద్విచక్రవాహనదారులు హెల్మెట్లు ధరించాలి

**న్యూరో సర్జన్ హోప్ హాస్పిటల్ అధినేత కృష్ణ మూర్తి**






**సంగారెడ్డి, నవంబర్ 6(మనంన్యూస్ ప్రతినిధి):** సంగారెడ్డి మున్సిపాలిటీ లోని హోప్ హాస్పిటల్, తెలంగాణ యువజన సంఘాల సమితి సంయుక్త ఆధ్వర్యంలో సంగారెడ్డి మున్సిపాలిటీ కార్మికుల ఉచితంగా హెల్మెట్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ న్యూరో సర్జన్ హోప్ హాస్పిటల్ అధినేత డా కృష్ణ మూర్తి హాజరై ప్రసంగించారు. ద్విచక్ర వాహనం పై ప్రయాణం చేసేటప్పుడు తప్పకుండా హెల్మెట్ ధరించాలని కార్మికులకు సూచించారు.కార్మికులకు ఆరోగ్యపరమైన రాయితీలు హోప్ హాస్పిటల్ అందిస్తుంది అని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమం లో కూన వేణు, రఘు హోప్ హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.




# సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోవద్దు

- అదనపు ఎస్పీ మహేందర్

**మెదక్ , నవంబర్ 6, మనం న్యూస్ ప్రతినిధి:** సైబర్ నేరగాల్ల చేతిలో మోసపోవద్దని మెదక్ అదనపు ఎస్పీ మహేందర్ అన్నారు. మెదక్ పట్టణంలోని విశ్రాంత ఉద్యోగుల భవనంలో సైబర్ నేరాలు, నార్కోటిక్స్, షీ టీం ఆధ్వర్యంలో అవగాహన సదస్సు బుధవారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా అదనపు ఎస్పి మహేందర్ ముఖ్య అతిదిగా హాజరై విశ్రాంత ఉద్యోగులకు, సీనియర్ సిటిజన్ లకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఇటీవల నమోదవుతున్న సైబర్ నేరాలను పరిశీలిస్తే బాధితుల్లో వృద్ధులే ఎక్కువగా ఉంటున్నారన్నారు. కాబట్టి అపరిచిత వ్యక్తుల ఫోన్ కాల్స్ కు స్పందించవద్దన్నారు. పయోవృద్ధులను చైతన్యపరచాలనే ఉద్దేశ్యంతో సైబర్ జాగృకత దివస్ నిర్వహించడం జరుగుతుందన్నారు. సైబర్ సెక్యూరిటీ డిఎస్పీ సుభాష్ చంద్ర బోస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మెదక్ డిఎస్పీ ప్రసన్న కుమార్, మెదక్ పట్టణ సీఐ నాగరాజు, సైబర్ సెక్యూరిటీ కానిస్టేబుల్ శ్రీ కార్తీక్, విశ్రాంత ఉద్యోగుల అధ్యక్షుడు జగదీష్ గారు, కోశాధికారి - గోలి కుమార్, రత్నం, మధుసూదన్, సత్యనారాయణ,వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

# దళారులను నమ్మి మోసపోవద్దు

- కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి మిల్లులకు పంపాలి
- నిర్ణీత గడువులోగా కొనుగోళ్లు పూర్తి చేయాలి
- మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**మెదక్, నవంబర్ 6, మనం న్యూస్ ప్రతినిధి:** రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ సక్రమంగా నిర్వహించేందుకు పూర్తి సౌకర్యాలు కల్పించడం జరిగిందని, నిర్ణీత గడువులోగా లక్ష్యాన్ని సాధించే దిశగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. బుధవారం కలెక్టర్ క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా టేక్మాల్ మండల పరిధిలోని ఎల్లుపేట్ లో ఐకెపి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి కొనుగోలు సమర్థవంతంగా నిర్వహించడానికి పలు సూచనలు చేశారు. కొనుగోలు కేంద్రంలో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని రైతులను అడిగి తెలుసుకున్నారు. తూకం విషయంలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలని అధికారులను ఆదేశించారు. రైతు సంక్షేమంలో భాగంగా మద్దతు ధర నిర్ణయించి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల వద్ద నుండి వరిధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేసిన 15 రోజులలోగా సంబంధిత రైతుల ఖాతాలలో నగదు జమ చేసే విధంగా బ్యాంకర్లు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ పిడి శ్రీనివాసరావు, టేక్మాల్ తహశీల్దార్, సంబంధిత ధాన్యం కొనుగోలు కేంద్రం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదవశాత్తు నీట మునిగి మహిళ మృతి



**పాపన్నపేట, నవంబర్ 6, మనం న్యూస్:** ప్రమాద వశాత్తు కుంటలో మునిగి ఓ మహిళ మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని లక్ష్మీనగర్ గ్రామ శివారులో బుధవారం చోటు చేసుకుంది. ఎస్. ఐ. శ్రీనివాస్ గౌడ్ కథనం ప్రకారం పాపన్నపేట గ్రామానికి చెందిన ఉప్పరి భవాని(36) కొన్నేళ్లుగా మండల పరిధిలోని లక్ష్మీనగర్ లో కూలీ పనులు చేస్తూ అక్కడే నివాసం ఉంటున్నారు. భవాని ఈ నెల 4న ఇంటి నుండి బయటకు వెళ్ళింది. గ్రామ శివారులో ఉన్న కొత్తకుంట వద్ద బట్టలు ఉతికేందుకు వెళ్లి ప్రమాదవశాత్తూ నీట మునిగి మృతి చెందింది. తిరిగి ఇంటికి రాకపోయేసరికి భవాని అపుడపుడు గాంధీ ఆస్పత్రికి వెళ్లి అక్కడే ఉండి మందులు తీసుకొని వచ్చేది. దీంతో ఆస్పత్రికి వెళ్ళిందేమో అనుకున్నారు. బుధవారం ఉదయం గ్రామ శివారులోని కొత్తకుంట వద్ద నీటిలో మహిళ మృతదేహం అటుగా వెళ్లిన వారికి కనిపించింది. వారు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. ఎస్. ఐ . శ్రీనివాస్ గౌడ్ ఘటనా స్థలానికి చేరుకుని స్థానికుల సాయంతో మృతదేహాన్ని వెలికి తీసి భవానిగా గుర్తించి పోస్టుమార్టం నిమిత్తం మెదక్ జిల్లా ఆసుపత్రికి తరలించారు. మృతురాలి అన్న నర్సింలు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

# నేరాల నియంత్రణకు విజబుల్ పోలీసింగ్

- డయల్ 100 కి వెంటనే స్పందించాలి
- రాత్రి వేళల్లో ముమ్మరంగా పోలీసు గస్తీ
- మత్తు పదార్థాల పై నిఘా పటిష్టం చేయాలి
- సైబర్ నేరాల పై అవగాహన కల్పించాలి
- ఫిర్యాదుదారులతో మర్యాదగా ప్రవర్తించాలి
- సిద్దిపేట పోలీస్ కమీషనర్ డా.బి.అనురాధ




**హుస్నాబాద్/అక్కన్నపేట,నవంబర్ 6,(మనం న్యూస్):** విజబుల్ పోలీసింగ్ ద్వారా నేరాలకు చెక్ పెట్టాలని సిద్దిపేట సి.పి.డా.బి.అనురాధ సూచించారు. హుస్నాబాద్ డివిజన్ పరిధిలోని అక్కన్నపేట, హుస్నాబాద్ పోలీస్‌స్టేషన్‌లను బుధవారం ఆమె తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్‌స్టేషన్‌ల చుట్టూ పరిసర ప్రాంతాలు, పోలీస్ స్టేషన్ రికార్డులు, సి.డి.ఫైల్స్, పార్ట్-2 మ్యాప్, మాల్ రూం, కిట్ ఆర్టికల్, రెస్ట్ రూం తదితర వాటిని తనిఖీ చేసారు. ఆనంతరం పోలీస్‌స్టేషన్ ఆవరణలో మొక్కను నాటారు. సిబ్బంది యొక్క సమస్యలను ఆమె అడిగి తెలుసుకున్నారు. ఆనంతరం సి.పి.అనురాధ మాట్లాడుతూ ప్రతి కేసులో పారదర్శకంగా ఇన్వెస్టిగేషన్ చేయాలన్నారు. పోలీస్‌స్టేషన్‌కు వచ్చే ప్రతి దరఖాస్తుకు రిసిప్ట్ ఇవ్వాలని సూచించారు. అంకిత భావంతో విధులు నిర్వహించాలని, అదే సమయంలో ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని తెలిపారు. గంజాయి, ఇతర మత్తు పదార్థాల పై నిఘా పటిష్టం చేయాలన్నారు. మత్తు పదార్థాల రహిత జిల్లాగా తీర్చిదిద్దడానికి ప్రతి ఒక్కరూ కంకణ బద్ధులై విధులు నిర్వహించాలని సూచించారు. ప్రతి రోజు ఉదయం, సాయంత్రం విజబుల్ పోలీసింగ్ నిర్వహించాలన్నారు. గ్రామాల్లో అక్రమంగా బెల్ట్‌షాపులు నిర్వహించే వారి పై చర్యలు తీసుకోవాలన్నారు. స్కూల్స్, కళాశాలలు, బస్టాండ్, తదితర ప్రాంతాల్లో పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయాలని సూచించారు. ఇసుక, జూదం, పిడిఎస్ బియ్యం, అక్రమ రవాణా జరగకుండా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు కేసులు నమోదు చేయాలన్నారు. సైబర్ నేరాల పై ప్రజలకు నిత్యం అవగాహన కల్పించాలన్నారు. ప్రజలతో మమేకమై విధులు నిర్వహించి ప్రజల ధన, మాన, ప్రాణ రక్షణకు ఎల్లవేళలా అందుబాటులో ఉండాలన్నారు. విపిఓ వ్యవస్థను బలపరచాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణ రోడ్డు సేఫ్టీ కమిటీ మెంబర్లతో తరుచూ అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. రాత్రి వేళల్లో పోలీసు గస్తీని పెంచి నేరాలను నియంత్రించాలన్నారు. డయల్ 100 కాల్‌కు వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించాలన్నారు. పోలీసుస్టేషన్ వచ్చే ఫిర్యాదుదారుల పట్ల మర్యాదగా ప్రవర్తించాలన్నారు. పాత నేరస్తులైన కేడీలు, డీసీలు, సస్పెక్ట్‌లను తరుచుగా తనిఖీలు చేయాలని సూచించారు. పోలీస్‌స్టేషన్ పరిసర ప్రాంతాలను మంచి ఆహ్లాదకరమైన వాతావరణంలో ఉండేటట్లు చూసుకోవాలన్నారు. సి.పి.అనురాధ వచ్చినప్పుడు పోలీస్‌స్టేషన్‌లో దరఖాస్తు ఇవ్వడానికి వచ్చిన ఓ మహిళతో ఆమె మాట్లాడారు. ఏం జరిగింది ఎందుకు వచ్చారని ఆరా తీసారు. వెంటనే ఆమె సమస్యను పరిష్కరించాలని సి.ఐ., ఎస్.ఐ.లను ఆదేశించింది. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ ఏ.సి.పి.వాసాల సతీష్, హుస్నాబాద్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కొంఢ్ర శ్రీను, ఎస్.బి.ఇన్‌స్పెక్టర్స్ ఎర్రల కిరణ్, శ్రీధర్ గౌడ్, సిసిఆర్‌బి ఇన్‌స్పెక్టర్ రామకృష్ణ, కోర్టు లైజనింగ్ ఇన్‌స్పెక్టర్ కమలాకర్, హుస్నాబాద్ ఎస్.ఐ.తోట మహేష్, కోహెడ ఎస్.ఐ.పుల్ల అభిలాష్, అక్కన్నపేట ఎస్.ఐ.విజయభాస్కర్, సిసి నితిన్‌రెడ్డి, పోలీస్‌స్టేషన్ సిబ్బంది, తదితరులున్నారు.



# హుస్నాబాద్‌లో నేడు మంత్రి పొన్నం పర్యటన

**హుస్నాబాద్,నవంబర్ 6,(మనం న్యూస్):** హుస్నాబాద్‌లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసేందుకు రాష్ట్ర రవాణా, బీ.సీ.సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ గురువారం పర్యటించనున్నట్లు మంత్రి క్యాంపు కార్యాలయం నుండి పత్రిక ప్రకటన విడుదల చేసారు. 3, 4, 5, 18 వ వార్డులో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నారు.

# పెండింగ్ స్కాలర్‌షిప్స్ వెంటనే విడుదల చేయాలి

- ధర్నా నిర్వహించిన ఏబివిపి




**హుస్నాబాద్,నవంబర్ 6,(మనం న్యూస్):** పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్స్, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే చెల్లించాలని ఏబివిపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సావుల ఆదిత్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. బుధవారం స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో ఏబివిపి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఆనంతరం సావుల ఆదిత్య మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో పాలకులు మారినా ప్రజల బ్రతుకులు మాత్రం మారడం లేదని మండిపడ్డారు. గత పాలకులు విద్యారంగాన్ని పూర్తిగా విధ్వంసం చేసారని తెలిపారు. ప్రస్తుత ప్రభుత్వం విద్యారంగం పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు. కాంగ్రెస్ సర్కార్ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేసారు. 5 వ హామీ యువ వికాసం పేరిట విద్యార్థులకు రూ.5 లక్షల విద్యా భరోసా కార్డు, ప్రతి మండలంలో ఇంటర్నేషనల్ స్కూల్ చేస్తామన్నారు. గత నాలుగు సంవత్సరాలుగా రూ.7800 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. 100 రోజుల్లో ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని చెప్పిన కాంగ్రెస్ 300 రోజులవుతున్నా గ్యారంటీలను మాత్రం అమలు చేయడం లేదని ఆగ్రహం వ్యక్తం చేసారు. ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేసారు. లేని యెడల కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, మంత్రులను రాష్ట్రంలో పర్యటించకుండా అడ్డుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి రాకేష్, సంయుక్త కార్యదర్శులు రాహుల్, చరణ్, భాను, నవీన్, కల్యాణి, విద్యార్థిని, విద్యార్థులు, తదితరులున్నారు.

# కేంద్రం విత్తన చట్టాన్ని సవరించాలి

- ప్రైవేటు కంపెనీల ఆధిపత్యం తగ్గాలి
- రైతులకు నాణ్యమైన విత్తనాలను అందించేందుకు కృషి
- తెలంగాణ రాష్ట్ర విత్తన అభివృద్ధి సంస్థ కార్పొరేషన్ చైర్మన్ అన్వేష్ రెడ్డి

**మెదక్, నవంబర్ 6, మనం న్యూస్ ప్రతినిధి :** కేంద్రం విత్తన చట్టంలో మార్పులు తీసుకురావాలని, ప్రైవేట్ కంపెనీల ఆధిపత్యం తగ్గించడానికి రాష్ట్రంలో విత్తన చట్టం రావాలని తెలంగాణ విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ సుంకేట అన్వేష్ రెడ్డి తెలిపారు. బుధవారం మెదక్ జిల్లాకు వచ్చిన ఆయన కలెక్టరేట్ లో సమీక్ష సమావేశం నిర్వహించారు. ముందుగా అధికారులు ఆయనకు పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. విస్తరణ అధికారులతో స్థానికంగా రైతులు వ్యవసాయానికి వాడుతున్న వివిధ రకాల విత్తనాలు, దిగుబడులు, నష్టపోయిన రైతుల వివరాలు రానున్న కాలంలో సాగులో ఏ విత్తనాలను వినియోగించేందుకు రైతులు సిద్ధంగా ఉన్నారో తదితర అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు ప్రయోజనాలు కాపాడేందుకే విత్తనాభివృద్ధి సంస్థ పనిచేస్తుందని, రాబోయే ఖరీఫ్ సీజన్ లో సబ్సిడీ విత్తనాలు అందించే చర్యలు చేపడతామని, రైతులు ప్రైవేట్ వ్యాపారస్తుల కొత్త కొత్త ఆకర్షణీయ ప్యాకేజీలతో, మోసపూరిత మాటలతో మోసపోకుండా తమ ప్రభుత్వ విత్తనాభివృద్ధి సంస్థ ద్వారా నాణ్యమైన విత్తనాలు ఇచ్చేందుకు ప్రయత్నంచేస్తున్నామన్నారు. నాణ్యతలేని విత్తనాలు అమ్మితే క్రిమినల్ చర్యలు చేపడుతామని, సొసైటీలు, ఆగ్రోస్ ల ద్వారా విత్తనాలు విక్రయిస్తామన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా విత్తనాలను తయారు చేస్తామని చెప్పారు. తెలంగాణ ఏర్పాటుకంటే ముందు ఏపీ సీడ్ ఉంటే గత ప్రభుత్వం విత్తనాభివృద్ధి సంస్థను విస్మరించిందని, రైతులకు సేవ చేసేందుకు ప్రభుత్వం ముందుందన్నారు. ప్రయివేట్ కంపెనీలకు రైతు ప్రయోజనం ఉండదని.. కేవలం లాభాల కోసమే పనిచేస్తారని చెప్పారు. విత్తన చట్టం మార్పు తెస్తామని ప్రస్తుతం ఉన్న చట్టం రైతాంగానికి వ్యతిరేకంగా ఉందని, కేంద్రం రైతుకు ఉపయోగ పడే చట్టం తేవాలన్నారు. రైతుకు పంట నష్టం జరిగినప్పుడు సాయం చేసే చట్టం తేవాలన్నారు. గతంలో రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించి వారి ఆర్థిక అభివృద్ధికి ఎంతగానో కృషి చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వంతో పాటు ఆ ప్రభుత్వంలోని సీడ్స్ కార్పొరేషన్ కు ప్రత్యేక గుర్తింపు ఉందని తెలియజేశారు.మంచి దిగుబడి ఇచ్చే అన్ని రకాల పంటలకు సంబంధించిన విత్తనాలను తమ కార్పొరేషన్ ద్వారానే అందించడానికి శతవిధాల కృషి చేస్తున్నామని తెలియజేశారు. ఇందుకు గాను సహకార సంఘాల చైర్మన్ లు, అధికారులు విశేష కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారులు గోవింద్ (మెదక్ ), శివప్రసాద్(సంగారెడ్డి), రాధిక (సిద్దిపేట), డిసిఓ లు కరుణ(మెదక్), కిరణ్ కుమార్ (సంగారెడ్డి), నాగేశ్వరరావు (సిద్దిపేట), డిసిసిబి డైరెక్టర్లు హనుమంత్ రెడ్డి, అనంతరెడ్డి, తెలంగాణ విత్తన అభివృద్ధి కార్పొరేషన్ మేనేజర్లు సంధ్య, రాజు కోటిలింగం, రైతులు పాల్గొన్నారు.



# మహిళా సంఘాల గ్రేడింగ్ పెంచేందుకు చర్యలు

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



**ఖమ్మం, నవంబర్ 6(మనం బ్యూరో):** మధిర అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో చేపడుతున్న ఇందిరా మహిళా డెయిరీలో మౌళిక సదుపాయాల కల్పనకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి శ్రీజ తో కలిసి ఇందిరా మహిళా డెయిరీ నిర్వహణ, పాల సేకరణ కేంద్రాల ఏర్పాటు, క్రొత్త యూనిట్ ల ఏర్పాటు, మహిళా సంఘాల గ్రేడింగ్ తదితర అంశాలపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఇందిరా మహిళా డెయిరీలో కల్పించాల్సిన మౌళిక సదుపాయాలపై దృష్టి సారించాలని అన్నారు. మండలంలో ఏ గ్రామాలలో పాల సేకరణ కేంద్రాలు ఏర్పాటు చేయాలో ముందుగా నిర్ధారించాలని, పాల ఉత్పత్తి అధికంగా ఉంటూ, అందుబాటులో ప్రభుత్వ భూమి ఉన్న గ్రామాలలో ముందుగా పాల సేకరణ కేంద్రాలు ఏర్పాటు చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. పాల సేకరణ కేంద్రాలకు అవసరమైన కియాస్కులు ఏపిఎం ల వద్ద అందుబాటులో ఉన్నాయని, ఇక్కడ అవసరమైన మిల్క్ గ్రేడర్, సెగ్రిగేటర్, క్యాన్ లు, రిఫ్రాక్టోమీటర్ మొదలగు పరికరాలను ఏపిఎం సేకరించి పాల సేకరణ కేంద్రంలో ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. పాల సేకరణ కేంద్రాల నుంచి మండల కేంద్రంలోని బి.ఎం.సి. పాయింట్ వద్దకు పాలు తరలించే రూట్స్, వాహనాల క్రమబద్ధీకరణ చేయాలని కలెక్టర్ తెలిపారు. మధిర అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో ఏర్పాటు చేయు బి.ఎం.సి. పాయింట్ లకు గ్రామాల నుంచి ఇక్కడికి పాలు తరలించేలా రూట్ ర్యాషనలైజేషన్ చేయాలని అన్నారు. నియోజకవర్గ మండల కేంద్రాల్లో ఎర్రుపాలెం మాదిరి బి.ఎం.సి. యూనిట్ లు ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. బల్క్ మిల్క్ చిల్లింగ్ కేంద్రాల ద్వారా 5000 లీటర్ల పాల చిల్లింగ్, స్టోరేజ్ యూనిట్ ఏర్పాటు అవుతుందని అన్నారు. ప్రతి బి.ఎం.సి. కేంద్రం యూనిట్ కంటేనర్ తో సహా ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. నియోజకవర్గ మండలాల్లో బి.ఎం.సి. యూనిట్ ఏర్పాటుకు స్థలాల గుర్తింపు పూర్తయిందని, ముందుగా ప్రహరీ గోడ, గేట్ నిర్మించేందుకు అవసరమైన నిధులు మంజూరు చేస్తామని, ఈ పనులు వెంటనే ప్రారంభం అయ్యేలా చూడాలని అన్నారు. కాంపౌండ్ వాల్ అనంతరం కంటేనర్ మాడల్ లో బి.ఎం.సి. కేంద్రాల ఏర్పాటుకు టేండర్ ఆహ్వానించాలని కలెక్టర్ తెలిపారు. బి.ఎం.సి. కేంద్రాల నిర్వహణకు అవసరమైన విద్యుత్ సరఫరా కోసం విద్యుత్ స్తంభాలు ట్రాన్స్ ఫార్మర్ల ఏర్పాటుకు ప్రతిపాదనలు అందిస్తే నిధులు మంజూరు చేస్తామని, 4 మండలాలలో ఎర్రుపాలెం మాదిరిగానే విద్యుత్ సరఫరా పనులు చేపట్టాలని కలెక్టర్ ఎస్ఈ విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. రాబోయే సమావేశం నాటికి బి.ఎం.సి. యూనిట్ ఏర్పాటుకు గుర్తించిన భూములలో కాంపౌండ్ వాల్, గేట్ నిర్మాణం, బి.ఎం.సి. యూనిట్ టెండర్ ప్రక్రియ, విద్యుత్ సరఫరా పనులు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. పాల ఉత్పత్తి పెంచేందుకు డిసెంబర్ నెలలోపు 500 గేదెలు కొనుగోలు చేసి 250 యూనిట్లు గ్రౌండ్ చేయడం జరుగుతుందని అన్నారు. పాల ఉత్పత్తి చేసే పాడి కుటుంబాలను గుర్తించి మండలంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ జనాభా వారీగా పాడి పశువుల యూనిట్ గ్రౌండ్ చేయాలని, మండలానికి 50 యూనిట్లు డిసెంబర్ నాటికి గ్రౌండింగ్ కావాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ప్రస్తుతం తక్కువ పశువులు ఉన్న కుటుంబాలను గుర్తించి వారికి రెండు గేదెల చొప్పున పంపిణీ చేసేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. నవంబర్ 15 నాటికి పాడి పశువులు పంపిణీ చేసేందుకు అర్హులను గుర్తించి వారి జాబితా అందజేయాలని కలెక్టర్ తెలిపారు. పాడి పశువుల యూనిట్ల సంబంధిత లబ్ధిదారుల కులాల కార్పొరేషన్ (ఎస్సి,బీసి, ఎస్టీ) కార్పొరేషన్ ద్వారా గ్రౌండ్ చేయడం జరుగుతుందని అన్నారు. జిల్లాలో కనీసం 90 శాతం స్వశక్తి మహిళా సంఘాలకు ఏ+ బి గ్రేడింగ్ ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ముదిగొండ మండలంలో విఓఏల ఏ+ బి గ్రేడింగ్ పెరిగిందని, ఇదే పనితీరు కొనసాగించాలని కలెక్టర్ తెలిపారు. తల్లాడ మండలంలో విఓఏ ల ఏ+ బి గ్రేడింగ్ తగ్గడానికి గల కారణాలను కలెక్టర్ ఆరా తీశారు. తల్లాడ మండల పరిధిలో విఓఏ సమావేశాలు రెగ్యులర్గా ఎందుకు జరగడం లేదు కారణాలు తెలుసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. మహిళా శక్తి కార్యక్రమ అమలు కోసం నిరంతరం స్వశక్తి మహిళా సంఘాల సమావేశాలు తప్పనిసరిగా జరిగేలా పర్యవేక్షించాలని అన్నారు. కూసుమంచి మండలంలో 300 పైగా గ్రూపులకు గ్రేడింగ్ జరగక పోవడానికి గల కారణాలను కలెక్టర్ ఆరా తీశారు. ముదిగొండ, వైరా, రఘునాధపాలెం, మొదలగు మండలాలలో గ్రేడింగ్ పెరిగిందని సంబంధిత అధికారులను కలెక్టర్ అభినందించారు. మధిర, చింతకాని మండలాలు మహిళా శక్తి యూనిట్ గ్రౌండింగ్ బాగా చేశాయని కలెక్టర్ అభినందించారు. ఐకెపి ద్వారా సన్న రకం ధాన్యం కొనుగోళ్లపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్డీవో సన్యాసయ్య, డిఆర్డీఏ డిపిఎంలు, ఏపీఎం లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




# ప్రతి వరదబాధిత కుటుంబానికి సాయం అందుతుంది

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

**ఖమ్మం, నవంబర్ 6(మనం బ్యూరో):** ప్రభుత్వం చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నందు ప్రజలు పాల్గొని వివరాలు అందించి సహకరించాలని, దీని వల్ల పథకాలు రద్దు అవుతాయనే అపోహలు వద్దని ఖమ్మం కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ స్పష్టం చేశారు. బుధవారం జిల్లా కలెక్టర్, ఖమ్మం రూరల్ మండలంలో పర్యటించి, పెద్దతండాలో నిర్వహిస్తున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను పరిశీలించారు. వరద వల్ల నష్ట పోయిన బాధితులతో మాట్లాడి వివరాలను అడిగి తెలుసుకున్నారు. నవంబర్ 6 నుంచి 8 వరకు హౌస్ లిస్టింగ్ పూర్తి చేసి ప్రతి ఇంటికి స్టిక్కర్ అంటించాలని అన్నారు. ప్రతి ఒక్క కుటుంబ వివరాలు సేకరించాలని తెలిపారు. సర్వే కు సంబంధించి పక్కాగా షెడ్యూల్ రూపకల్పన చేయాలని, ఏ రోజు ఎక్కడ సర్వే చేపట్టేది ముందుగా సమాచారం ఇవ్వాలని, కావాల్సిన వివరాలు సిద్ధం చేసుకునేలా చూడాలని కలెక్టర్ అన్నారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే వల్ల ప్రజలకు ఎటువంటి పథకాలు రద్దు చేయడం జరగదని, ప్రజల కోసం మరిన్ని సంక్షేమ పథకాల అమలు, అభివృద్ధి కార్యక్రమాల ప్రణాళికల రూపకల్పన కోసం మాత్రమే ఈ సర్వే చేపడుతున్నా మని తెలిపారు. అనంతరం వరదలతో నష్టపోయిన బాధితులు జిల్లా కలెక్టర్ ను కలిసి తమకు నష్టపరిహారం అందలేదని, పూర్తిగా నష్టపోయామని తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఖమ్మం జిల్లాలో దాదాపు 25 వేల కుటుంబాలకు వరదల వల్ల నష్టపోయిన కారణంగా పరిహారం అందించామని, పెద్దతండాలో సైతం 838 కుటుంబాలకు పరిహారం అందిందని తెలిపారు. పరిహారం అందని కుటుంబాలు దరఖాస్తు సమర్పిస్తే, తిరిగి అధికారులచే విచారిం చి అర్హులకు తప్పనిసరిగా పరిహారం అందేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. జ్యోతి అనే మహిళ తన పశువులు, మేకలు వరదల వల్ల కొట్టుకొనిపో యాయని, వాటికి పరిహారం అందలేదని తెలియజే యగా, విచారించి పరిహారం అందేలా చూస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు డిఆర్డీవో నూరొద్దీన్, ఖమ్మం రూరల్ ఎంపిడిఓ కుమార్, ఎన్యూమరేటర్ సాలెహ, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి

- మరిపెడ వైద్యాధికారి డాక్టర్ గుగులోతు రవి




**మరిపెడ, నవంబర్ 6(మనం న్యూస్):** పరిసరాల పరిశుభ్రత తోనే సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని మరిపెడ పిహెచ్సి వైద్యాధికారి డాక్టర్ గుగులోతు రవి అన్నారు. బుధవారం మరిపెడ మండలంలోని ఎల్లంపేట స్టేజి వద్ద జన వికాస సంస్థ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ రవి మాట్లాడుతూ వ్యక్తిగత పరిశుభ్రత తో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఇంటి లోపల, బయట పరిసరాలను శుభ్రంగా ఉండేలా చూసుకోవాలన్నారు. పగటి పూట కుట్టే దోమ వల్ల డెంగ్యూ జ్వరం వస్తుందని, ఈ దోమ మంచినీటి నిల్వల్లో వృద్ధి చెందుతుందన్నారు. దోమల నియంత్రణతో వ్యాధులు రాకుండా ముందస్తు జాగ్రత్తలు పాటించా లని తెలిపారు.ఇంటి పరిసరాల ప్రాంతాల్లో ఉండే కుండీలు, కూలర్లలో,ఉపయోగంలేని వస్తువుల్లో నీటి నిల్వలను తొలగించాలన్నారు.పరిశుభ్రతను ప్రతి ఒక్కరు బాధ్యతగా తీసుకోవాలన్నారు.నేడు మనం తీసుకునే ఆహారం,వాతావరణంలో వస్తున్న మార్పులు, ఇతర కాలుష్యాల వలన ప్రతి ఒక్కరు అనారోగ్యాల బారిన పడుతున్నారని, ఇలాంటి పరిస్థితిలో ఆరోగ్యం పట్ల నిర్లక్షం వద్దని, ప్రతి ఒక్కరూ ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు చేసుకొని ఆరోగ్య జాగ్రత్తలు పాటించాలని సూచించారు.ప్రస్తుత సమాజంలో చాలా మంది బిజీ అయిపోయి ఆరోగ్యం పట్లశ్రద్ధ చూపడం లేదన్నారు. ఫలితంగా తక్కువ వయసులోనే బీపీ, షుగర్ వంటి వ్యాధుల బారిన పడుతున్నారన్నారు.నిత్యం వ్యాయమం చేయడం ద్వారా ఆరోగ్యంగాజీవించవచ్చునని హితవు పలికారు. సమతుల్య ఆహారంతీసుకోవాలని సూచించారు. ఆరోగ్య నియమాలను ప్రతిఒక్కరూ పాటించాలని కోరారు. అనంతరం జన వికాస సంస్థ మండల కోఆర్డినేటర్ గంధసిరి ఉపేంద్ర మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం మనందరి సామాజిక బాధ్యత అని అన్నారు. ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.ఈ వైద్య శిబిరంలో 150 మందిని పరీక్షించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.కార్యక్రమంలో ఏఎన్ఎంలు కీర్తి, అశ్విని,సంస్థ సహ కోఆర్డినేటర్స్ జుజ్జూరి ఉపేంద్ర డోనికెన ఉపేంద్ర, ఆశా కార్యకర్త నసీమా, గ్రూప్ లీడర్లు మునేమ్మ,సుజాత, బుజ్జి,సత్తెమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య



కామేపల్లి, నవంబర్ 6(మనం న్యూస్): రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య కోరారు. బుధవారం మండలంలోని కొండాయి గూడెం, కామేపల్లి సొసైటీల ఆధ్వర్యంలో పండితాపురం, కొత్త లింగాలలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభలలో శాసనసభ్యులు మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం అమ్ముకునే రైతులకు మద్దతు ధరతో పాటు బోనస్ కల్పిస్తున్నామని చెప్పారు. గత బి ఆర్ ఎస్ పాలకులు రైతులను నిలువునా ముంచారని వారు ఇప్పుడు రైతుల పట్ల ప్రేమ ఉన్నట్లు దొంగ నాటకాలు ఆడుతున్నారని విమర్శించారు. ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని దోచుకొని అప్పుల రాష్ట్రంగా మార్చారని ఆరోపించారు. అలాంటివారు ఇప్పుడు రైతులు, ప్రజల వద్దకు వెళ్లి వారిని నమ్మించడానికి విశ్వ ప్రయత్నం చేస్తున్నారని వారిని నమ్మే పరిస్థితిలో రైతులు, ప్రజలు లేరని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను ఎన్ని ఇబ్బందులు ఉన్నా నెరవేస్తూ వస్తుందని తెలిపారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను దెబ్బతీసిన బిఆర్ఎస్ నాయకత్వం దాన్ని కప్పించుకోవడానికి ప్రజల వద్ద దొంగ నాటకాలకు తెర లేపిందని అన్నారు. ఎన్ని ఇబ్బందులు ఎదురైనా రైతులకు ఇతర అన్ని వర్గాల ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్, మండల స్పెషల్ ఆఫీసర్ మధుసూదన్, సహకార సంఘాల అసిస్టెంట్ రిజిస్టర్ కే శ్రీనివాసరావు, కామేపల్లి, కొండాయిగూడెం సొసైటీ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం, హనుమంతరావు, తహసిల్దార్ సుధాకర్ ఎంపీడీవో రవీందర్, అగ్రికల్చర్ ఏవో తారా దేవి,కామేపల్లి సొసైటీ ఉపాధ్యక్షులు గుజ్జర్లపూడి రాంబాబు, సీఈవోలు ముత్తయ్య, నాగయ్య మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి ఇల్లందుమార్కెట్ కమిటీ డైరెక్టర్లు బావ్ సింగ్, గబ్రూ నాయక్, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు పత్తే అహ్మద్ మాజీ ఎంపీపీ జర్పుల లక్ష్మణ్ నాయక్, మాజీ ఎంపీటీసీ సభ్యులు నల్లమోతు లక్ష్మయ్య, సునీత లక్ష్మీనారాయణ, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ ఎంపీటీసీ సభ్యులు పలువురు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విస్తరణే లక్ష్యంగా వందేళ్ళ సంబురం

- సిపిఐ జిల్లా కౌన్సిల్లో కూనంనేని సాంబశివరావు




**ఖమ్మం నవంబర్ 6(మనం న్యూస్):** త్యాగాలు, పోరాటాల సమ్మిళతమే భారత కమ్యూనిస్టు పార్టీ అని సి.పి.ఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు తెలిపారు. నిర్భందాలతో మొదలై త్యాగాలు, పోరాటాలతో ఎదిగిందని తెలంగాణ వ్యాపితంగా లక్ష కుటుంబాలు కమ్యూనిస్టుపార్టీ నీడన ఉన్నాయన్నారు. సి.పి.ఐ ఖమ్మం జిల్లా కౌన్సిల్ సమావేశం బుధవారం పగడాల మల్లేష్ అధ్యక్షతన స్థానిక గిరిప్రసాద్ భవన్లో జరిగింది. సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన సాంబశివరావు మాట్లాడుతూ సి.పి.ఐ ఆవిర్భావంలోనే అనేక నిర్భందాలు ఎదుర్కొన్నదని, దేశ స్వాతంత్ర్య పోరాటంలోనూ కమ్యూనిస్టులు అనేక పోరాటాలు చేశారని బ్రిటీష్కు వ్యతిరేకంగా భారతదేశ సంపూర్ణ స్వాతంత్ర్యానికి పిలుపు నిచ్చింది కమ్యూనిస్టులేనన్నారు. కమ్యూనిస్టులు లేకుంటే ప్రస్తుత కశ్మీర్ ల భారతదేశ నడిబొడ్డున తెలంగాణ రగులుతూనే ఉండేదని సాంబశివరావు పేర్కొన్నారు. 4 వేల మంది బలిదానం తెలంగాణ స్వరూపాన్ని, జీవన శైలిని మార్చడంతోపాటు పేదల తెలెత్తుక బ్రతికేలా చేసిందన్నారు. డిశంబర్ 26 నుండి జరుగనున్న వందేళ్ళ సంబురంలో పార్టీ విస్తరణే లక్ష్యంగా కార్యచరణ రూపొందించినట్లు సాంబశివరావు తెలిపారు. మారిన రాజకీయపరిస్థుతులు, పాలకుల తీరు, ఆర్థిక అంతరాలు, కమ్యూనిస్టుల అవసరాన్ని గుర్తుచేస్తున్నాయని కమ్యూనిస్టుల అవసరాన్ని ప్రజలు కోరుకుంటున్న నేపధ్యంలో వారి అవసరాలకనుగుణంగా పార్టీని విస్తరిస్తూ బలోపేతం చేస్తామన్నారు. వందేళ్ళ సంబుర సభ నల్లగొండలో డిశంబర్ 30న జరుగనున్నదని ఆ తరువాత తెలంగాణ రాష్ట్ర వ్యాపితంగా సంబురాలు మొదలవుతాయని ఆయన తెలిపారు. దేశంలో బీజేపీ పాలనలో మంచిఏమి జరుగకపోగా అనేక ప్రజా వ్యతి రేక విధనాలు చోటు చేసుకున్నాయన్నారు. ఆర్థిక అంతరాలు పెరిగి సంపద ప్రోగు పడుతుందని ఇది భవిష్యత్తో లో అరాచకానికి దారితీస్తుందని ఆయన హెచ్చరించారు. బీజేపీ అభివృద్ధిని మరచి మతాన్ని నమ్ముకున్నదని మత ప్రాతిపదికనే ప్రభుత్వ కార్యకలాలపాలు జరుగుతున్నాయని ఆయన తెలిపారు. కాంగ్రెస్పార్టీ ప్రజా వ్యతిరేకతను దేశవ్యాపితంగా సొమ్ముచేసుకోవడంలో వైఫల్యం చెందుతుందన్నారు. రాష్ట్రంలో ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలనసాగడం లేదని ప్రజల ఆకాంక్షలకనుగుణంగా ప్రభుత్వ విధానాలుండాలని మిత్రపక్షంగా కోరుకుంటున్నామని సాంబశివరావు తెలిపారు. సి.పి.ఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు వందేళ్ళ సంబుర కార్యక్రమాలను వివరించగా, జిల్లాలోజరిగిన పార్టీ కార్యక్రమాల నివేదికను జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ ప్రవేశపెట్టారు. ఈ సమావేశంలో సి.పి.ఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్, రాష్ట్ర కంట్రోల్‌కమీషన్ ఛైర్మెన్ మహ్మద్ మౌలానా, డి.హెచ్.పి.ఎస్. రాష్ట్ర అధ్యక్షులు ఏసురత్నం తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను ప్రారంభించిన కలెక్టర్



**కొత్తగూడెం, నవంబర్ 6(మనం న్యూస్) :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వేను కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని 15వ వార్డులో కలెక్టర్ జితేష్ వి. పాటిల్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన ఎమ్యునరేటర్ సేకరిస్తున్న వివరాలను పరిశీలించారు, అనంతరం సర్వే చేసిన ఇంటికి స్టిక్కర్‌ను అంటించారు. సర్వేలో తీసుకోవలసిన జాగ్రత్తలు చేపట్టవలసిన చర్యలపై ఎమ్యునరేటర్‌కు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ప్రారంభమైందని అన్నారు. జిల్లాలో మొత్తం 2761 ఏమ్యునరేషన్ బ్లాక్ లు ఉన్నాయని, అన్ని బ్లాక్ లకు అమ్యునరైటర్లను నియమించామన్నారు. ఒక్కో ఇమ్యునరేటర్ కి 150 గృహాలను కేటాయించామన్నారు. రానున్న మూడు రోజులు ఇంటి గుర్తింపు కార్యక్రమం చేపడతామని, గుర్తింపు చేసిన గృహాలకు స్టిక్కర్లు అందించడం జరుగుతుందని తెలిపారు. సర్వేలో భాగంగా ప్రజలు ఖచ్చితమైన సమాచారాన్ని తెలియజేయాలన్నారు. ప్రతి ఎమ్యునరేటర్ ప్రతి ఇంటికి వెళ్లి ఇంట్లో ఎంతమంది ఉంటారు, వారి యొక్క ఆదాయ వివరాలు, ఎవరైనా విదేశాలలో ఉన్నారా, ప్రజా ప్రతినిధులుగా ఎవరైనా ఉన్నారా, వారి ఫోన్ నెంబర్, ఆధార్ కార్డు వివరాలు వంటి 75 ప్రశ్నలకు వివరాలు సేకరిస్తున్నారన్నారు .ప్రజలు అందరూ ఇంటింటి సర్వేలో పాల్గొనాలని సూచించారు. సర్వేలో భాగంగా ఫారం నింపే సమయంలో ప్రజలు

# గిరిజన హక్కులు కోసం పోరాడాలి

- గిరిజన సంఘం రాష్ట్ర కార్యదర్శి రమావత్ శ్రీరాం నాయక్

**ఖమ్మం, నవంబర్ 6(మనం న్యూస్):** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజన వ్యతిరేక విధానాలు అనుసరిస్తూ రాజ్యాంగం కల్పించిన హక్కులకు ప్రమాదం పొంచి ఉన్నదని గిరిజన సంఘం కార్యకర్తలు హక్కులు కాపాడుకోవడం కోసం చురుకైన పాత్ర పోషించాలని తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామావత్ శ్రీరాం నాయక్ కోరారు. తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర స్థాయి కార్యకర్తల రాజకీయ శిక్షణ తరగతులు ఖమ్మం మంచి కంటి ఫంక్షన్ హాల్లో నిర్వహించారు. రాష్ట్ర వ్యాప్తంగా 200 మంది కార్యకర్తలకు, గిరిజన తెగలు, సాంస్క ృతి, సాంప్రదాయాలు, దేశంలో గిరిజన పోరాటాలు, అను అంశంపై ఆయన బోధించారు. గిరిజన సంఘం పోరాట ఫలితంగా దేశంలో, రాష్ట్రంలో అనేక ఫలితాలు సాధించామని, భవిష్యత్తులో రాజ్యాంగం కల్పించిన హక్కుల్ని కాపాడుకుంటూ, ఉన్న సమస్యల పరిష్కారం కోసం ఐక్య ఉద్యమాలకు గిరిజన సంఘం కృషి చేస్తుందని తెలిపారు. శిక్షణ తరగతులకు సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎం.ధర్మానాయక్ ప్రిన్సిపాల్ గా వ్యవహరించి సంఘం- నిర్మాణం అంశాన్ని బోధించారు. సంఘం కర్తవ్యాలను రాష్ట్ర సహాయ కార్యదర్శి భూక్యా వీరభద్రం వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు వాంకుడోత్ వీరన్న నాయక్, భూక్యా హరినాయక్ బాణోత్ వెంకన్న నాయక్, బాణోతు బాలాజీ, మూడు గన్యా, బాణోత్ బన్సీలాల్, బాదావత్ శ్రీనివాస్, భూక్యా కృష్ణానాయక్, భూక్యా నాగేశ్వరరావు, భూక్యా విజయ, అజ్మీర శోభన్ నాయక్, బాణోత్ హరిచంద్, తేజావత్ సీతారాములు, డుంగ్రోత్ శంకర్, బోడ మోహన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# పకడ్బంధీగా ఇంటింటి సమగ్ర సర్వే చేపట్టాలి



- మహబూబాబాద్ కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

**మహబూబాబాద్, నవంబర్ 6 (మనం ప్రతినిధి) :** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇంటింటి కుటుంబ సమగ్ర సర్వేను పకడ్బంధీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ పేర్కొన్నారు. బుధవారం నుండి ప్రారంభమైన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను మహబూబా బాద్ పట్టణం లోని సోమ్లాతండా, 26 వార్డు ఆదర్శనగర్, జమండ్లపల్లి అంబేద్కర్ నగర్, మహబూబాబాద్ మండలం పర్వతగిరి, కంబాలపల్లి గ్రామాల్లో కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వే జిల్లాలో పకడ్బందీగా నిర్వహిం చేందుకు ప్రణాళిక ప్రకారం చుట్టామని తెలి పారు. సిబ్బందిని నియమిం చడం జరిగిం దని, బుధవారం నుండి మూడు రోజులు కుటుంబాలు, ఇంటి నెంబర్లు, గ్రామం, వార్డు, కుటుంబాల సంఖ్య, ఇంటింటి స్టిక్కరింగ్ చేసి, ప్రాథమిక సమాచారం సేకరిస్తారని పేర్కొన్నారు. అనంతరం పూర్తి సర్వే 9 తారీకు నుండి కొనసాగుతుందని తెలిపారు. ఈ సర్వే కోసం 1884 మంది ఎన్యుమరేటర్లను, 186 మంది సర్వే సూపర్వైజర్ లను నియమించామ న్నారు. 2 లక్షల 45 వేల 953 కుటుంబాల (గృహాల) సర్వే నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ప్రభుత్వ సూచనల ప్రకారం సరియైన పూర్తి సమాచారం సేకరించాలని, విధులలో ఎలాంటి నిర్లక్ష్యం వహించరాదని సూచిం చారు. సర్వే రోజువారి నివేదికలను సమర్పిం చాలని సూపర్వైజర్లను నోడల్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. పర్వతగిరి గ్రామ కార్యదర్శి పార్వతి, 26వ వార్డు, ఆదర్శ నగర్ ఆర్పి సరిత లను సర్వే ఎలా చేస్తున్నారు. వివరాలు అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ వెంట మహబూబాబాద్ తహసిల్దార్ భగవాన్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ రవీందర్, ఎంపీడీవో రఘుపతి, తదితరులు ఉన్నారు.

# జిల్లాలో కుటుంబసర్వే ప్రారంభం



**మహబూబ్ నగర్ బ్యూరో, నవంబర్ 6(మనం న్యూస్):** జిల్లాలో ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వే(సామాజిక,ఆర్థిక,విద్యా, ఉపాధి, రాజకీయ, కుల సర్వే) అన్ని గ్రామాల్లో ప్రారంభమైంది. బుధవారం మహబూబ్ నగర్ మున్సిపాలిటీ పరిధిలో యెనుగొండ( 5 వ వార్డ్ ) ప్రారంభమైన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే లో బాగంగా ఇండ్ల జాబితా తయారీ కార్యక్రమం ను జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ,మహబూబ్ నగర్ శాసన సభ్యులు యెన్నం శ్రీనివాస రెడ్డి లు పాల్గొని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి మాట్లాడుతూ సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే లో బాగంగా ఈ నెల 6,7,8 తేదీల్లో ఎన్యూమ రేటర్ లు ఇండ్ల జాబితా తయారీ,ప్రతి ఇంటికి స్టికర్ అంటించడం జరుగుతుందని అన్నారు. ఈ సర్వే లో వివిధ శాఖల సిబ్బంది,ఉపాధ్యాయులు పాల్గొంటారని,ఉపాధ్యాయులు ఉదయం పాఠశాల కు హహరై మధ్యాహ్నం నుండి సర్వే లో పాల్గొంటారని తెలిపారు. సర్వే కు వచ్చిన ఎన్యూమరేటర్ లకు ఇంటి యజమానులు,కుటుంబ సభ్యులు పూర్తి సమాచారం అందించి సహకరించాలని తెలిపారు.ప్రజలు ఆధార్ కార్డు,రేషన్ కార్డు దగ్గర ఉంచుకోవాలని సర్వే సిబ్బందికి పూర్తి సమాచారం అందించాలని కోరారు. మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ పేదలకు రాజకీయంగా ఆర్థికంగా సామాజికంగా ప్రయోజనాలు కల్పించేందుకే సోషియో ఎకనామికల్ సర్వే చేస్తున్నామని స్పష్టం చేశారు. ప్రభుత్వం పేద ప్రజలకు సంపద అందించే ప్రభుత్వం అని, అందుకే అర్హులైన పేదలను గుర్తించి, వారికి చెందాల్సిన హక్కు అందించేందుకు ఈ సర్వే ఉపయోగపడుతుంది అని ఆయన స్పష్టం చేశారు. ప్రతి కుటుంబానికి చెందిన సమగ్రమైన సమాచారాన్ని సేకరించి అసలైన పేదలకు ప్రభుత్వం నుంచి ఇచ్చే సంక్షేమ పథకాలు ఇంకా సమర్థవంతంగా అందించేందుకు ఈ సర్వే ఉపయోగపడుతుందని స్పష్టం చేశారు. ఏ ఒక్క పేద వాడు ప్రభుత్వ సంక్షేమ పథకాలకు దూరం కాకూడదనే ఉద్దేశమే ఈ సమగ్ర కుటుంబ సర్వే అని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి, కౌన్సిలర్లు వనజ, ఖాజా పాషా, శాంతయ్య , తిరుమల వెంకటేష్, రెవెన్యూ, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు. మహబూబ్ నగర్ రూరల్ మండలం,కోయిల్ కొండ మండలం లో సమగ్ర ఇంటింటి సర్వే తీరును పరిశీలించిన జిల్లా కలెక్టర్ మహబూబ్ నగర్ రూరల్ మండలం రాంచంద్రాపూర్, కోయిల్ కొండ మండలం మల్కా పూర్ గ్రామంలో సమగ్ర ఇంటింటి సర్వే ఇండ్ల జాబితా తీరును జిల్లా కలెక్టర్ బుధవారం తనిఖీ చేశారు.ఎన్యూ మరేటర్ లు ప్రతి ఇంటికి స్టికర్ వేయాలని, సమగ్రంగా సమాచారం సేకరించాలని సూచించారు.కోయిల్ కొండ మండలం ఆచార్య పూర్ గ్రామం లో ఐ . కె.పి.ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు. ధాన్యం కొనుగోళ్లు పరిశీలించారు. రైతులు, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు తో మాట్లాడారు.తేమ శాతం వచ్చిన ధాన్యం కొనుగోలు చేసి మిల్లు కు రవాణా చేయాలని అన్నారు. రైతులు ధాన్యం ఆరబెట్టి తాలు లేకుండా తీసుకు రావాలని,సన్న రకం ధాన్యంకు మద్దతు ధరకు అదనంగా రూ. 500లు బోనస్ చెల్లిస్తుందన్నారు.

## బ్యాంకర్లు హైడ్రా గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేదు

- **స్వయం సహాయక సంఘాలకు 3000 కోట్ల వడ్డీ లేని రుణాలు**
- **డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**



**హైదరాబాద్, నవంబర్ 6(మనంన్యూస్):** బ్యాంకర్లు హైడ్రా గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని.. హైడ్రా భవనాల నిర్మాణాలకు అనుమతులు ఇవ్వదని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు తెలిపారు. బుధవారం ప్రజా భవన్లో ఏర్పాటుచేసిన ప్రత్యేక బ్యాంకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. జీహెచ్ఎంసీ, టౌన్ ప్లానింగ్ వంటి ప్రభుత్వ విభాగాలు అన్ని అంశాలు పరిశీలించి నిర్మాణాలకు అనుమతులు ఇస్తాయని, ఏ ప్రభుత్వమైనా వీటిని కొనసాగిస్తా యని వివరించారు. హైడ్రా సెక్యూరిటీ, ట్రాఫిక్ నియంత్రణ, అక్రమార్కులు పార్కులు, సరస్సులు ఆక్రమించుకోకుండా చూస్తుందని తెలిపారు. ప్రభుత్వంలోని కొన్ని శాఖలకు బ్యాంకింగ్ రంగం ద్వారా చేయూతను అందించాలని ఉద్దేశంతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. కుటుంబాలకు ఆర్థికంగా చేయూతను ఇవ్వాలనేదే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వెనుక ఉన్న ఉద్దేశమన్నారు. స్వయం సహాయక సంఘాలకు ఈ ఏడాది 20వేల కోట్ల వడ్డీ లేని రుణాలు ఇవ్వాలన్నారు భట్టి విక్రమార్క.. కార్పొరేట్ కమర్షియల్ బ్యాంకులు తొమ్మిది నుంచి.. 13 శాతం వరకు వడ్డీ వసూలు చేస్తున్నాయి. బ్యాంకర్లు సామాజిక బాధ్యతతో పనిచేయాలి. రుణాలు ఇచ్చే ముందు ఉన్న నిబంధనలు సరళ తరం చేయాలి. ప్రైవేటు విభాగాల్లో బ్యాంకర్లు ఇచ్చిన రుణాల రికవరీ శాతం తక్కువగా ఉంటుంది. అదే స్వయం సహాయక సంఘాల సభ్యులకు ఇచ్చిన రుణాల రికవరీ శాతం చూస్తే 98 శాతానికి పైగా ఉంది. హైదరాబాదులో 3000 కోట్ల వడ్డీ లేని రుణాలు మహిళలకు ఇవ్వాలని నిర్ణయించాం. వాటిని ఐదు వేల కోట్లకు తీసుకు వెళ్లాలి. అని ఆయన సంబంధిత అధికారులను ఆదేశించారు.



## ప్రారంభమైన సమగ్ర కుటుంబ సర్వే

- **తొగుట ఎమ్మార్వో శ్రీకాంత్**
- **మొదటి మూడు రోజులు కుటుంబాల సంఖ్య లెక్కించనున్న అధికారులు**

**తొగుట, నవంబర్ 06, మనం న్యూస్:** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వే తొగుట మండల వ్యాప్తంగా బుదవారం ప్రారంభమైనట్లు ఎమ్మార్వో శ్రీకాంత్ తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో మాట్లాడుతూ నేటి నుండి మూడు రోజులపాటు మొదట సర్వే చేస్తున్న వారికి కేటాయించిన గ్రామాల్లో కుటుంబా లను గుర్తించడానికి ఇంటింటికి వెళ్లి ఎన్ని కుటుంబా లు ఉన్నాయో గుర్తించి స్టిక్కర్లు అతికిస్తున్నా రని, అనంతరం ఈనెల 9 న వివరాలు నమోదు చేస్తామని సమగ్ర కుటుంబ సర్వేలో ఏయే అంశాలు చెప్పాలో ప్రజలకు అవగాహన కల్పిస్తున్నా మన్నారు. సమగ్ర కుటుంబ సర్వేకు ప్రజలు సహకరించాలని కోరారు.

### తుక్కాపూర్ లో కుటుంబ సర్వే: ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు లింగాల కృష్ణ

సమగ్ర కుటుంబ సర్వే కార్యక్రమాన్ని తుక్కాపూర్ గ్రామంలో దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు బుదవారం ప్రారంభిం చడం జరిగిందని ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు లింగాల కృష్ణ తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వే లో ప్రజలు పాల్గొని వారి కుటుంబ సభ్యులు వివరాలతో పాటు అధికారులు సూచించిన అన్నీ వివరాలను తెలపా లని, భవిష్యత్తులో ఈ సర్వే వల్ల రాజకీయ, ఆర్థిక, సామాజిక, విద్యా రంగాల్లో వచ్చే అవకాశాలను ఈ వివరాలు ఎంతో ప్రయోజనకరంగా ఉంటాయ న్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి నరసింగరావు, తొగుట మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఉల్లెంగుల సాయికుమార్, మండల ప్రధాన కార్యదర్శి చిక్కుడు ఉప్పలయ్య, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బర్రెంకల స్వామి ముదిరాజ్, మరియు సీనియర్ నాయకులు చిక్కుడు గోపాల్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## రైతులను మోసం చేస్తే కఠిన చర్యలు

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్**



**జనగామ నవంబర్ 6 మనం బ్యూరో:** వ్యవసాయ శాఖ అధికారులు రైతులతో సమావేశం ఏర్పాటు చేయాలని సన్న రకం దొడ్డు రకం దాన్యం కొనుగోల్ల ను వివరించి చెప్పాలన్నారు. ధాన్యం ఆరబెట్టాకే కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని చెప్పాలన్నారు. తేమశాతం వచ్చిన సన్న రకం ధాన్యాన్ని ముందుగా రవాణా చేపట్టాలి. సన్న రకం ధాన్యాన్ని ప్రోత్సహించేందుకే 500 రూపాయలు బోనస్.బుధవారం పాలకుర్తి మండలం లో కలెక్టర్ పర్యటించి ఈర వెన్ను, తొర్రూరు జె, చాకలి ఐలమ్మ పాలకుర్తి మార్కెట్ యార్డు లలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ధాన్యాన్ని పరిశీలించి సన్న రకం, దొడ్డు రకం ధాన్యాలను వేరువేరుగా ఏర్పాటు చేసి కొనుగోలు చేయాలని, మూమెంట్ రిజిస్టర్ లో కేంద్రం నిర్వహణ పనితీరు ను నమోదు చేయాలని సహకార సంఘ నిర్వాహకులకు సూచించారు. తేమ శాతం వచ్చిన సన్న రకం ధాన్యాన్ని ముందుగా తరలించాలన్నారు. ఓపి ఎమ్మెస్ పై పూర్తిస్థాయిలో అవగాహన పొందాలన్నారు. రోడ్లపై ధాన్యాన్ని ఆరబెట్టరాదని, రైతులు తమ పొలాల్లోనే ధాన్యాన్ని ఆరబెట్టుకుని కొనుగోలు కేంద్రాలకు తేవాలన్నారు. మార్కెట్ యార్డ్ లో ఉన్న స్థలాన్నివినియోగించుకోవాలన్నారు. తేమశాతం ప్రతిరోజు రైతులకు చూపిస్తూ రిజిస్టర్ లో నమోదు చేయాలన్నారు.కలెక్టర్ వెంట పాలకుర్తి తహసీల్దార్ శ్రీనివాసరావు, పి. ఏ. సి. ఎస్ చైర్మన్ మైసి రెడ్డి, ఏ ఈ ఓ దీపక్, రాధిక, రైతులు హమాలీ లు పాల్గొన్నారు.



## సామాజిక న్యాయ సర్వేలో పాల్గొనడం అదృష్టం

- **లింగోజిగూడ డివిజన్ కార్పొరేటర్ ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి**

**రంగారెడ్డి,నవంబర్ 6(మనం న్యూస్)** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన సామాజిక న్యాయ సర్వేలో పాల్గొనే అవకాశాన్ని పొందినట్లు జిహెచ్ఎంసి కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ లింగోజిగూడ డివిజన్ కార్పొరేటర్ ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి తెలిపారు. బుధవారం సామాజిక సర్వేలో భాగంగా ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి నివాసంలో ఎల్బీ నగర్ డిసి సేవ్య ఇస్లావత్, ఏ ఎం హెచ్ ఓ నగేష్ నాయక్, డి ఈ కార్తీక్ తో సంబంధిత అధికారులు సర్వేలో పాల్గొని కార్పొరేటర్ ను వివరాలను అడిగి తెలుసుకున్నారు. సమాజంలోని సామాజిక అసమానతలను అర్థం చేసుకొని వాటిని పరిష్కరించుకునేందుకు కృషి చేయడంలో భాగంగా ఇటువంటి కీలక కార్యక్రమాల్లో భాగస్వామ్యం కావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ప్రతి పౌరుడి సంక్షేమం పట్ల తీసుకునే బాధ్యతను సర్వే ప్రతిభంబిస్తుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ సర్వేకు సహకరించి తమ తమ వివరాలను ఇవ్వాలని కోరారు.

## సమగ్రంగా సర్వే జరగాలి

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**



జనగామ, నవంబర్ 6 (మనం బ్యూరో): సమగ్ర కుటుంబ సర్వేకై వచ్చే ఎన్యుమరేటర్లకు ప్రజలు సహకరించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ కోరారు. బుధవారం ప్రారంభమైన సామాజిక ,ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ మొదలగు సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే సందర్భంగా... మున్సిపాలిటీ పరిధిలోని వీవర్స్ కాలనీ, గిర్నిగడ్డ, కుర్మవాడ లో జరుగుతున్న సర్వే తీరును జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... సర్వే ద్వారా సేకరించిన వివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుందని, ఎవరికీ సమాచారాన్ని వెల్లడి చేయడం జరగదని ,అందువల్ల ప్రజలు వివరాలు ఇచ్చే విషయంలో ఆందోళన చెందాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. సర్వే కోసం వచ్చిన ఎన్యుమరేటర్లకు సరైన సమాచారాన్ని ఇచ్చి సహకరించాల్సిందిగా కోరారు. రాష్ట్ర ప్రభుత్వం సామాజిక ,ఆర్థిక, విద్య ,ఉపాధి, రాజకీయ సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేకు చాలా ప్రాధాన్యత ఇస్తున్నదని, అందువలన తప్పు సమాచారం ఇవ్వకుండా సరైన సమాచారాన్ని ఇస్తే భవిష్యత్తులో ఈ సమాచారం వివిధ సంక్షేమ పథకాలకు ఉపయోగపడేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు .జిల్లా వ్యాప్తంగా ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లకు పూర్తి స్థాయిలో శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు ఈనెల 6 నుండి 8 వరకు ఇండ్లను సందర్శించి ఇండ్ల జాబితాను రూపొందించడం జరుగుతుందని, అనంతరం ప్రభుత్వం ఇచ్చే ఫామ్ ప్రకారం వివరాలను సేకరిస్తారన్నారు సర్వే ఫారంలో ఎన్యుమరేటర్లు ఎట్టి పరిస్థితులలో తప్పులు నింపవద్దని, ఏవైనా సందేహాలు ఉంటే సూపర్వైజర్ల ను అడిగి నివృత్తి చేసుకోవాలన్నారు ఇండ్ల జాబితా తయారీ సందర్భంగా ఇంటిని సందర్శించినట్లుగా స్టిక్కర్ అతికించాలని చెప్పారు. సర్వే ఫారం లో పూర్తి వివరాలను నింపాలని , ప్రతి ఇంటికి వెళ్లి సేకరించిన డేటాను ఎప్పటికప్పుడు ఆన్లైన్ చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమం లో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని,మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు



## గ్రామాలాభివృద్ధి పెద్దపీట

**ఎమ్మెల్యే ఆది నారాయణ**

**అశ్వారావుపేట, నవంబర్ 6(మనం న్యూస్):** మండలంలోని రు.1.35 కోట్లతో నిర్మించనున్న పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఎమ్మెల్యే జారే ఆదినారా యణ శంకుస్థాపన చేశారు. వినాయక పురం గ్రామంలో 18.35 లక్షలతో నిర్మించనున్న కల్వర్టుకు శంఖుస్థాపన చేశారు. అదే గ్రామంలో ప్రహరీ గోడ నిర్మాణానికి సైతం భూమి పూజ నిర్వహించారు. తిరుమలకుంట గ్రామ పంచాయతీ పరిధిలోని పాకలగూడెం గ్రామంలో అంగన్వాడీ కేంద్రానికి ప్రహరీ గోడ, గుంటిమడుగు గ్రామంలో నూతన అంగన్వాడీ కేంద్రం ప్రారంభోత్స వం చేశారు. అంగన్వాడి కేంద్రానికి ప్రహరీ గోడ నిర్మాణానికి భూమిపూజ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మౌలిక సదుపా యాల కల్పన పట్ల చిత్తశుద్ధితో పనిచేస్తుందని అన్నా రు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ప్రవీణ్ కుమార్, ఐసిడిఎస్ సూపర్వైజర్లు విజయలక్ష్మి, స్వరాజ్యం, అంగన్వాడి టీచర్లు బి వాణి, పల్లెల సత్యవతి, అల్లం కృష్ణవేణి, జగద, శ్రీనివాసమ్మ, కాంగ్రెస్ పార్టీ నాయకులు జూపల్లి రమేష్,తుమ్మ రాంబాబు, జేష్ట సత్యనారాయణ చౌదరి,పల్లెల తరుణ్ గౌడ్, మోదం పొరపు నాగ కిషోర్, నల్లపు నరసింహారావు,నరాల శ్రీను,తమ్మిశెట్టి శ్రీనివాసరావు, జుజ్జురు దుర్గారావు, పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.


## ప్రజా పాలన పై ఎమ్మెల్యే ఆరా



**కారేపల్లి, నవంబర్ 6 (మనం న్యూస్)** :వైరా ఎమ్మెల్యే మాలోతో రాందాస్ నాయక్ బుధవారం కారేపల్లి గ్రామంలో పర్యటించారు. ఒక ప్రైవేట్ కార్యక్రమానికి వచ్చేసిన అనంతరం గ్రామంలో తిరుగుతూ ప్రజా పాలనపై ఆరా తీశారు. ఈ క్రమంలో రైల్వే స్టేషన్ రోడ్ లోని పాత పోలీస్ స్టేషన్ సందర్శించి వివరాలు తెలుసుకున్నారు. సంబంధిత అధికారితో చరవాణిలో మాట్లాడి పోలీస్ స్టేషన్ పూర్తి సమాచారం తెలపాలని, ఈ ప్రాంతంలో ప్రభుత్వ విశ్రాంతి భవనం నిర్మించేందుకు సాధ్యాసాధ్యాలను పరిశీలించాలని ఆదేశించారు. అనంతరం బస్టాండ్ సెంటర్లోని ప్రజా మరుగుదొడ్లను ప్రారంభించాలని పలువురు ఎమ్మెల్యే దృష్టికి తీసుకుని వెళ్లారు. దీంతో స్పందించిన ఎమ్మెల్యే ఎందుకు ప్రారంభం కాలేదని ఎంపీడీవోను అడిగి, వారం రోజుల్లో మరుగుదొడ్లకు అసంపూర్తిగా ఉన్న సౌకర్యాలను కల్పించి ప్రారంభించాలని ఆదేశించారు.

### గిరిజన సంక్షేమ బాలికల పాఠశాలలో

## విద్యార్థులకు అస్వస్థత



- **కిచిడి తిని అస్వస్థ కు గురైన 12 విద్యార్థినిలు**
- **విద్యార్థినిల ఆరోగ్యం నిలకడగా ఉంది**
- **జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాల, 06,నవంబర్ (మనం న్యూస్ ):** మంచిర్యాల పట్టణంలోని సాయి కుంట ప్రాంతంలో గల గిరిజన సంక్షేమ బాలికల పాఠశాలలో బుధవారం 12 మంది విద్యార్థినిలు గురయ్యారు. ఉదయం కిచిడి తిన్న కొంతసేపటికి తమకు వాంతులు మొదలు అయ్యాయని అక్కడి విద్యార్థినిలు తెలిపారు. అస్వస్థ కు గురైన విద్యార్థినిలు ఏ రాధిక, జై భూమిక, కే రుక్మిణి, వైష్ణవి, శ్రీలత, శ్రీలేఖ, నాగదేవత, చందు, సారిక, శ్రీలక్ష్మి, మౌనిక, జ్యోతిలక్ష్మి లను వెంటనే పట్టణం లోని ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించగా అక్కడి వైద్యులు వెంటనే చికిత్సలు ప్రారంభించారు . ప్రస్తుతం విద్యార్థినిలు ఆసుపత్రిలో కోలుకుంటున్నారు . వివిధ జిల్లాలో ప్రాంతాల నుంచి అనగా కాగజ్ నగర్ , అర్జున గుట్ట, చిన్న వెంకటాపూర్ ,దేవాపూర్ తదితర పల్లె ప్రాంతాల నుంచి ఈ పాఠశాలలో చేరి తమ చదువులను చిన్నారులు కొనసాగిస్తున్నారు. రాష్ట్రంలో ఫుడ్ పాయిజన్ సంఘటన జరుగుతూ ఉండడంతో ఫుడ్ పాయిజన్ సంఘటనలు కలకలం రేపుతున్నాయి . ఆశ్రమాల్లో చదివే విద్యార్థులు, విద్యార్థినిలు ఆందోళనలకు గురివుతున్నారు. ఇటీవల ఆసిఫాబాద్లో జిల్లా వాంకిడి ఆహారం కలుషితం సంఘటన మరువకముందే కాగా తాజాగా మంచిర్యాల జిల్లా కేంద్రం సాయి కుంట గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో విద్యార్థినిలకు ఫుడ్ పాయిజన్ సంఘటన చర్చకు దారి తీసింది . బుధవారం పొద్దున కిచిడి తిని 12 మంది విద్యార్థులు అస్వస్థకు గురి అయి , ఒక్కసారే కడుపునొప్పి, వాంతులు రావడంతో విద్యార్థునిలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. దీంతో హాస్టల్ సిబ్బంది వారిని మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స కోసం తరలించారు. ఈ సంఘంటకు కారణమైన హాస్టల్ సిబ్బందిపై తగిన చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాల నాయకులు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. సంఘాల నాయకులు మాట్లాడుతూ ఇలాంటి సంఘటనలు జరగడానికి ప్రధాన కారణం సంబంధించిన శాఖ అధికారుల నిర్లక్ష్య వైఖరి అని ఆరోపించారు. హాస్టల్ కు వచ్చిన సరుకులు, అక్కడున్న పరిసరాల శుభ్రత, త్రాగు నీటి గురించి ఏమాత్రం పట్టించుకోవడంలేదని ఆరోపించారు. నిలువ ఉన్న సరుకులను ఎక్స్చేంజ్ చేయకుండా వాటినే వాడడంతో విద్యార్థులు

ఈ విధంగా అనారోగ్యాలకు గురి అవుతున్నారని అన్నారు . ఇక నీటి పరంగా వాటర్ ట్యాంకులో చెత్తాచెదారంతో నిండిపోయిన కూడా వాటిని శుభ్రం చేయకపోవడంతో నీటితో కూడా విద్యార్థులు అనారోగ్యాల గురవుతున్నారని అన్నారు.

### విద్యార్థినిల పరిస్థితి నిలకడగనే ఉంది:

**మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్..**

మంచిర్యాల పట్టణంలోని సాయి కుంట ప్రాంతంలో గల గిరిజన సంక్షేమ బాలికల పాఠశాలలో అస్వస్థకు గురైన విద్యార్థులు ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు పాఠశాలలోని పదవ తరగతి చెందిన 12 మంది విద్యార్థులు అస్వస్థకు గురయ్యారని వీరిని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రికి తరలించి ప్రత్యేక వైద్య నివారణ సమక్షంలో వైద్య సేవలు అందించడం జరుగు తున్నదని తెలిపారు. ప్రస్తుతం అందరి విద్యార్థుల ఆరోగ్య నిలకడగా ఉందని వీరి అనారోగ్యానికి కారణం తెలుసుకునేందుకు ఫుడ్ సేఫ్టీ అధికారులు త్రాగునీరు ఆహారం నమూనాలను సేకరించడం జరిగిందని పాఠశాలలో ఇతర విద్యార్థుల ఆరోగ్య పరిచర్య నిమిత్తం ప్రత్యేక వైద్య నిబంధనలను పంపించి వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని వివరించారు. పాఠశాలలో విద్యార్థుల సంక్షేమంలో భాగంగా ఆర్వో ప్లాంట్ ద్వారా త్రాగునీటిని అందించడం జరుగుతుందని విద్యార్థినుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు ఫుడ్ సేఫ్టీ శాఖ అధికారులు సాగునీరు ఆహారాన్ని మరియు అస్వస్థ గురి అయిన విద్యార్థులు తమ ఇంటి వద్ద నుంచి తెచ్చుకున్న పచ్చడిని కూడా పరిచయ నిమిత్తం పంపించడం జరిగిందని మీడియా ప్రతినిధులు ఈ వాస్తవ సమాచారాన్ని ప్రజలకు అందించి ప్రజల ఆందోళనకు తొలగించేందుకు సహకరించాలని ఆయన కోరారు



# టాప్-20 నుంచి ఔట్

**Pant and Mitchell rise**
ICC men's Test batting rankings

| | | | | | |
|---|---|---|---|---|---|
| 1 | JOE ROOT | 903 | 6 | RISHABH PANT | 750 |
| 2 | KANE WILLIAMSON | 804 | 7 | DARYL MITCHELL | 743 |
| 3 | HARRY BROOK | 778 | 8 | USMAN KHAWAJA | 728 |
| 4 | YASHASVI JAISWAL | 777 | 9 | SAUD SHAKEEL | 724 |
| 5 | STEVEN SMITH | 757 | 10 | MARNUS LABUSCHAGNE | 720 |

న్యూజిలాండ్తో జరిగిన మూడు టెస్టుల్లో రెండు అర్ధ సెంచరీలు చేసిన రిషభ్ పంత్ మళ్లీ ఐసీసీ టెస్టు ర్యాంకిం గ్స్లో టాప్-10లోకి దూసుకొచ్చాడు. పంత్ ఐదు స్థానాలు ఎగబాకి ఆరో స్థానంలో నిలిచాడు. కివీస్తో సిరీస్లో విరాట్ కోహ్లీ (ఱజీట్టు ఓాజిజూజీ) కేవలం 93 పరుగులే చేసి తీవ్ర నిరాశపర్చాడు. అతడు ఎనిమిది స్థానాలు దిగజారి టాప్-20 ర్యాంకింగ్స్ నుంచి బయటికి వచ్చాడు. కోహ్లీ ప్రస్తుతం 22వ స్థానంలో ఉన్నాడు. 2014 డిసెంబరు తర్వాత విరాట్ టాప్-20 నుంచి కిందికి పడిపోవడం ఇదే తొలిసారి. రోహిత్ శర్మ (ఖౌజిజ్జీ ఖిజ్బిటర్ఖ్ని) రెండు స్థానాలు దిగజారి 26వ స్థానానికి పడిపోయాడు. యశస్వి జైస్వాల్ ఒక స్థానం కోల్పోయి నాలుగో ప్లేస్లో నిలిచాడు. న్యూజిలాండ్తో ముంబయి టెస్టు ఫస్ట్ ఇన్నింగ్స్లో 90 పరుగులు చేసిన శుభ్మన్ గిల్.. నాలుగు స్థానాలు మెరుగై 16వ స్థానానికి చేరుకున్నాడు. మూడో టెస్టు మొదటి ఇన్నింగ్స్లో 82 రన్స్ చేసిన న్యూజిలాండ్ బ్యాటర్ డారిల్ మిచెల్ ఎనిమిది స్థానాలు ఎగబాకి ఏడో స్థానంలో నిలిచాడు. జో రూట్, కేన్ విలియమ్సన్, హ్యారీ బ్రూక్ వరుసగా మొదటి మూడు స్థానాల్లో ఉన్నారు. బౌలింగ్ ర్యాంకింగ్స్ విషయానికొస్తే.. రవీంద్ర జడేజా రెండు స్థానాలు మెరుగై ఆరో స్థానంలో నిలిచాడు. అశ్విన్ ఒక స్థానం దిగజారి ఐదో స్థానానికి పడిపోయాడు. జస్ప్రీత్ బుమ్రా మూడో స్థానంలో కొనసాగుతున్నాడు. వాషింగ్టన్ సుందర్ ఏడు స్థానాలు మెరుగై 46వ స్థానంలో నిలిచాడు. ఈ జాబితాలో కగిసో రబాడ, హేజిల్వుడ్ వరుసగా మొదటి రెండు స్థానాల్లో ఉన్నారు. న్యూజిలాండ్ స్పిన్నర్ అజాజ్ పటేల్ 12 స్థానాలు జంప్ చేసి 22వ స్థానానికి చేరుకు న్నాడు. ఆల్రౌండర్ల జాబితాలో పెద్దగా మార్పులు లేవు. ఈ విభాగంలో రవీంద్ర జడేజా టాప్లో కొనసాగుతున్నాడు.

## స్పెయిల్ బుల్

# వీడ్కోలు మ్యాచ్..

**తరలిరానున్న టెన్నిస్ దిగ్గజాలు**

**నవంబర్ 19వ తేదీన ఈ టోర్నీ మొదలు**



**టెన్నిస్ లెజెండ్, మాజీ వరల్ నంబర్ 1 రఫెల్ నాదల్ వీడ్కోలు మ్యాచ్కు వేళైంది. డేవిస్ కప్ ఫైనల్స్తో స్పెయిన్ బుల్ తన సుదీర్ఘ కెరీర్ ముగించనున్నాడు. దిగ్గజమైన అతడి ఆఖరి పోరును చూసేందుకు టెన్నిస్ స్టార్లు తరలి రానున్నారు.**

టెన్నిస్ లెజెండ్, మాజీ వరల్ నంబర్ 1 రఫెల్ నాదల్ వీడ్కోలు మ్యాచ్కు వేళైంది. డేవిస్ కప్ ఫైనల్స్తో స్పెయిన్ బుల్ తన సుదీర్ఘ కెరీర్ ముగించనున్నాడు. దిగ్గజమైన అతడి ఆఖరి పోరును చూసేందుకు టెన్నిస్ స్టార్లు తరలి రానున్నారు. ఒకప్పుడు నాదల్ ప్రత్యర్థులైన రోజర్ ఫెదరర్తో పాటు నొవాక్ జకోవిచ్, బ్రిటన్ మాజీ ఆటగాడు ఆండీ ముర్రేలు హాజరు కానున్నారు. ఈ విషయాన్ని టోర్నమెంట్ డైరెక్టర్ ఫెలిసియానో లోపెజ్ వెల్లడించాడు. జరుగబోయే డేవిస్ కప్ ఫైనల్స్ 8వ సీజన్ నాదల్కు ప్రొఫెషనల్ ప్లేయర్గా ఆఖరి మ్యాచ్. ఆరు రోజుల పాటు సాగే డేవిస్ కప్ ఫైనల్స్లో రఫా చివరిసారిగా దేశం తరఫున బరిలోకి దిగుతున్నాడు. దాంతో, అతడి విజయం సాధించాలని అభిమానులంతా కోరుకుంటున్నారు. టెన్నిస్ యోధుడైన నాదల్ మ్యాచ్ను ప్రత్యక్షంగా వీక్షించి అతడికి ఘన వీడ్కోలు పలకాలని ఫెదరర్, జకోవిచ్, ముర్రేలతో పాటు పలువురు టెన్నిస్ స్టార్లు భావిస్తున్నారు. దాంతో, ఇప్పుడు అందరి కళ్లన్నీ డేవిస్ కప్ ఫైనల్స్ మీదు ఉన్నాయి. అక్టోబర్లోనే వీడ్కోలు ప్రకటన చేసిన నాదల్ చివరి టోర్నీగా డేవిస్ కప్ ఫైనల్స్ ఆడుతానని చెప్పిన విషయం తెలిసిందే. 'నవంబర్లో మలగాలో జరుగబోయే డేవిస్ కప్లో స్పెయిన్ తరఫున చివరిసారి ఆడుతా. నిజం చెప్పాలంటే.. గత కొన్ని ఏండ్లు చాలా కష్టంగా గడిచాయి. మరీ ముఖ్యంగా గత రెండు ఏండ్లు ఎన్నో బాధలు పడ్డాను. ఆటకు వీడ్కోలు పలకడం ఎంతో కష్టమైన నిర్ణయం.

### సంచలనంగా దూసుకొచ్చి..

స్పెయిన్ బుల్గా పేరొందిన నాదల్ టెన్నిస్ దిగ్గజ ఆటగాళ్లలో ఒకడు. రోజర్ ఫెదరర్, ఆండీ రాడిక్, లీటన్ హెవిట్.. వంటి దిగ్గజాలు టెన్నిస్ను ఏలుతున్న రోజుల్లో నాదల్ అరంగేట్రం చేశాడు. సంచలనంగా దూసుకొచ్చిన నాదల్ అద్భుత విజయాలతో అందర్నీ ఆశ్చర్యపరిచాడు. పదునైన సర్వీస్, బలమైన బ్యాక్ హ్యాండ్ షాట్లతో విరుచుకు పడే రఫా.. దిగ్గజాలకు షాకిస్తూ కెరీర్లో 22 గ్రాండ్స్లామ్స్ గెలిచాడు.

SPORTS మనం 8 స్పోర్ట్స్
గురువారం 7 నవంబర్ 2024


## ఆర్సీబీతో నా ప్రయాణం

# ఇంకా ముగియలేదు



ఐపీఎల్ మెగా వేలానికి ముందు రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆల్ రౌండర్ గ్లెన్ మ్యాక్స్వెల్ను రిటైన్ చేసుకోలేదు. విరాట్ కోహ్లీ (రూ. 21 కోట్లు), రజత్ పాటిదార్ (రూ. 11 కోట్లు), యశ్ దయాళ్ (రూ. 5 కోట్లు)ను మాత్రమే రిటైన్ చేసుకుంది. మ్యాక్స్వెల్ తోపాటు కెప్టెన్ ఫాఫ్ డుప్లెసిస్ను కూడా ఆర్సీబీ అట్టిపెట్టుకోలేదు. ప్రస్తుతం బెంగళూరు ఫ్రాంఛైజీ వద్ద రూ.83 కోట్లు ఉండగా.. మూడు రైట్ టు మ్యాచ్ (ఆర్టీఎం) కార్డు ఉన్నాయి. 2021 నుంచి టీమ్లో ఉన్న మ్యాక్స్వెల్ను బెంగళూరు రిటైన్ చేసుకోకపోవడం చాలామందిని ఆశ్చర్యానికి గురిచేసింది. ఆర్సీబీ తనను అట్టిపెట్టుకోవడంపై మ్యాక్స్వెల్ తాజాగా స్పందిం చాడు. హెడ్కోచ్ ఆండీ ఫ్లవర్, ఫ్రాంఛైజీ డైరెక్టర్ ఆఫ్ క్రికెట్ మో బోబాట్ తనతో మాట్లాడారని, రిటైన్ చేసుకోకపోవడానికి గల కారణాలను వివరించారని మ్యాక్స్వెల్ పేర్కొన్నాడు.

## సారథిగా వైదొలిగిన కమిన్స్..




ఆస్ట్రేలియా వన్డే కెప్టెన్ ప్యాట్ కమిన్స్ జట్టును వీడాడు. స్వదేశంలో పాకిస్థాన్తో జరుగుతున్న మూడో వన్డేకు కమిన్స్ అందుబాటులో ఉండడం లేదు. బోర్డర్ - గవాస్కర్ ట్రోఫీ సన్నద్ధతపై అతడు దృష్టి పెట్టనున్నాడు. దాంతో, పాక్తో జరగాల్సిన ఆఖరి వన్డేకు వికెట్ కీపర్ జోష్ ఇంగ్లిస్ను కెప్టెన్గా వ్యవహరించనున్నాడు. టీ20 సిరీస్కు కూడా ఇంగ్లిస్ సారథిగా ఎంపికయ్యాడని బుధవారం ఆసీస్ బోర్డు వెల్లడించింది. కెప్టెన్ లేకుండానే టీ20 స్క్వాడ్ను ప్రకటించిన ఆస్ట్రేలియా బోర్డు ఇంగ్లిస్కే పగ్గాలు అప్పగించింది. రెగ్యులర్ సారథి మిచెల్ మార్ష్, ఓపెనర్ ట్రావిస్ హెడ్లు అందుబాటులో లేకపోవడంతో ఆసీస్ సెలెక్టర్లు టీ20 స్పెషలిస్ట్ అయిన ఇంగ్లిస్ను నాయకుడిగా ఎంపిక చేశారు. 'ఆస్ట్రేలియా వన్డే, టీ20 స్క్వాడ్లో ఇంగ్లిస్ అంతర్భాగం. మైదానం లోపలా, బయటా అతడికి మంచి మర్యాద ఉంది. గతంలో ఆస్ట్రేలియా ఏ జట్టుకు ఇంగ్లిస్ కెప్టెన్గా ఉన్నాడు. అతడు జట్టులో సానుకూల వాతావరణం తేగలడు. అంతేకాదు సీనియర్లు మాట్ షార్ట్, ఆడం జంపా, గ్లెన్ మ్యాక్స్వెల్, మార్కస్ స్టోయినిస్ల నుంచి అతడికి పూర్తి సహకారం లభిస్తోంది' అని చీఫ్ సెలక్టర్ జార్జ్ బెయిలీ ఓ ప్రకటనలో తెలిపాడు.

# మట్కా నుండి రామా టాకీస్!




మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ నటిస్తున్న లేటెస్ట్ మూవీ 'మట్కా' సినిమాను నవంబర్ 14న గ్రాండ్ రిలీజ్కి రెడీ చేశారు. దర్శకుడు కరుణ్ కుమార్ ఈ సినిమాన అత్యంత ప్రతిష్టాత్మకంగా పీరియాడిక్ యాక్షన్ డ్రామాగా తెరకెక్కించాడు. ఈ సినిమా పోస్టర్స్, టీజర్, ట్రైలర్లు ప్రేక్షకుల్లో సాలిడ్ అంచనాలను క్రియేట్ చేశాయి. ఇక ఈ సినిమాలో వరుణ్ తేజ్ పలు వైవిధ్యమైన గెటప్స్లో కనిపిస్తుండటంతో ఈ సినిమాను ఎప్పుడెప్పుడు చూద్దామా అని అభిమానులు ఆసక్తిగా చూస్తున్నారు. తాజాగా ఈ సినిమా నుండి రామా టాకీస్ అనే ర్యాంప్ సాంగ్ని మేకర్స్ రిలీజ్ చేశారు. ఈ పాట పూర్తి గోదావరి యాసలో ఉండటం.. ఆ ప్రాంతంలోని ఫోక్ సాంగ్గా ఇది ప్రేక్షకులను ఇన్స్టంట్గా ఆకట్టునేలా ఉంది. కరుణ కుమార్ అందించిన లిరిక్స్కి భవానీ రాకేష్ ఆకట్టుకునే సంగీతం అందించారు.'మట్కా' సినిమాలో మీనాక్షి చౌదరి, నోరా ఫతేహి ఫీమేల్ లీడ్స్లో నటిస్తున్నారు. నవీన్ చంద్ర, కన్నడ కిషోర్, అజయ్ ఘోష్,తదితరులు నటిస్తున్న ఈ సినిమాకు జీవి.ప్రకాశ్ కుమార్ సంగీతం అందిస్తున్నాడు.




# కంబ్యాక్ ఇవ్వబోతున్నారా..

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ హీరోగా కియార అద్వానీ, అంజలి హీరోయిన్ గా దర్శకుడు శంకర్ తెరకెక్కిస్తున్న భారీ సినిమానే గేమ్ ఛేంజర్. మరి ఎన్నో అంచనాలు ఉన్న ఈ సినిమా కోసం అభిమానులు ఛాయా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఇది ఒక్క చరణ్ ఫ్యాన్స్ మాత్రమే కాదు దర్శకుడు శంకర్ ఫ్యాన్స్ కూడా.. శంకర్ తన మార్క్ హిట్ అందుకుంటే చూడాలని అభిమానులు ఎప్పుడు నుంచో కోరుకుంటున్నారు. కానీ ఇది ఇంకా కుదరలేదు. మొన్న భారతీయుడు 2 కూడా డిజప్పాయింట్ చేసేసరికి శంకర్ తన మార్క్ హిట్ కొడితే ఎలా ఉంటుందో ప్రెజెంట్ ట్రెండ్ చూడాలని తన ఫ్యాన్స్ కోరుకుంటున్నారు. మరి వీటి అన్నిటికి గేమ్ ఛేంజర్ టీజర్ సమాధానం ఇస్తుంది అని వినిపిస్తుంది. గేమ్ ఛేంజర్ టీజర్ కట్ అదిరే లెవెల్లో ఉంటుంది అని శంకర్ మార్క్ లో తన కం బ్యాక్ ఇచ్చేలా ఉంటుంది అని టాక్. మరి ఈ అవైటెడ్ టీజర్ ఈ 9న రాబోతుండగా ఇది అంచనాలు పెంచుతుందో లేదో చూడాలి.



# సమంతకి ఆఫర్స్ రావట్లేదా?

టాలీవుడ్ ప్రముఖ స్టార్ హీరోయిన్ సమంత కోసం అందరికీ తెలిసిందే. మరి సమంత ఇపుడు తెలుగు సహా పాన్ ఇండియా మార్కెట్ లో కూడా మోస్ట్ వాంటెడ్ హీరోయిన్ గా మారింది. అయితే సమంత ఇపుడు తన అవైటెడ్ వెబ్ సిరీస్ సిటాడెల్ హనీ బన్నీ లో బిజీగా ఉన్న సంగతి తెలిసిందే. దీనితో ఈ ప్రమోషన్స్ లో ఆమె బిజీగా ఉంది. అయితే దీనికి ముందు తన హెల్త్ పరంగా కొన్నాళ్ల పాటుగా బ్రేక్ తీసుకున్న సంగతి తెలిసిందే. కానీ మళ్ళీ వచ్చాక మాత్రం టాలీవుడ్ లో సినిమాలు చేస్తున్న దాఖలాలు కనిపించలేదు. అయితే దీనిపైనే ఆమె చేసిన కామెంట్స్ వైరల్ గా మారాయి. ఐఫా అవారడ్స్ వేడుకలో యంగ్ హీరో రానాతో చేసిన ఇంటరాక్షన్ లో సమంత రానాని ఎందుకు సినిమాలు చెయ్యట్లేదు అంటే నన్నెవరూ తీసుకోవట్లేదు అని రానా బదులిస్తే సామ్ కూడా తనకి కూడా అలాగే ఉంది అంటూ కామెంట్స్ చేసింది. దీనితో ఈ కామెంట్స్ ఇపుడు వైరల్ గా మారాయి.

# రివాల్వర్ రీటా వచ్చేస్తుంది..



నేషనల్ అవార్డ్ విన్నింగ్ నటి కీర్తి సురేశ్ వరుస సినిమాలతో బిజీగా ఉందని తెలిసిందే. ఈ భామ టైటిల్ రోల్లో నటిస్తోన్న చిత్రం రివాల్వర్ రీటా దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీ తెలుగు, తమిళం, కన్నడ భాషల్లో గ్రాండ్గా విడుదల కానుంది. రివాల్వర్ రీటా పంపిణీ హక్కులకు సంబంధించిన వార్త నెట్టింట వైరల్ అవుతోంది. ఈ సినిమా తెలుగు పంపిణీ హక్కులను హాస్య మూవీస్ నిర్మాత రాజేశ్ దండా దక్కించుకోగా.. కర్ణాటక హక్కులను బెంగళూరు కుమార్ ఫిలిమ్స్ దక్కించుకుంది.ఇటీవల లాంఛ్ చేసిన విడుదల చేసిన రివాల్వర్ రీటా టీజర్ కీర్తి సురేశ్ మార్క్ హ్యూమర్ టచ్తో యాక్షన్ పార్టుతో స్టన్నింగ్గా సాగుతోంది.

## రామాయణపై

# అధికారిక ప్రకటన




బాలీవుడ్లో ఎంతో ప్రతిష్మాత్మకంగా తెరకెక్కుతోన్న చిత్రం 'రామాయణ' (ఖ్చిఝ్ఛ్చిడ్చ్ఛ). నితేశ్ తివారీ దర్శకత్వంలో బాలీవుడ్ అగ్ర నిర్మాతలతో కలిసి అల్లు అరవింద్ దీన్ని రూపొందిస్తున్నారు. ఎట్టకేలకు ఈ సినిమా నుంచి అధికారిక ప్రకటన వెలువడింది. రెండు పార్టులుగా ఇది రానున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. విడుదల తేదీలను తెలుపుతూ పోస్టర్ విడుదల చేసింది. 2026 దీపావళికి మొదటి భాగం, 2027 దీపావళికి రెండో భాగం విడుదలకానున్నట్లు వెల్లడించింది. కొన్ని నెలలుగా ఈ సినిమాకు సంబంధించిన ఎన్నో వార్తలు సోషల్ మీడియాలో షేర్ అవుతూనే ఉన్నాయి. ఈ చిత్రం షూటింగ్కు సంబంధించిన కొన్ని ఫొటోలు కూడా లీక్ అయ్యాయి. ఇక ఇందులో రాముడి పాత్రలో రణ్బీర్ కనిపించనున్నారు. ఈ విషయంపై ఆయన మాట్లాడుతూ.. ఈ పాత్ర కోసం శిక్షణ తీసుకుంటున్నానని, డైట్ ఫాలో అవుతున్నట్లు వెల్లడించారు. మద్యపానం మానేసినట్లు తెలిపారు. సీత పాత్రలో నటించడం తన అదృష్టమని సాయిపల్లవి తెలిపారు. ''చిన్నప్పటి నుంచి వింటూ పెరిగిన కథల్లో రామాయణం ఒకటి. సీతమ్మ పాత్రలో నటించే అవకాశం రావడం నా భాగ్యం. భయాన్ని పక్కనపెట్టి.. సీతమ్మగా మారాలని నిర్ణయించుకున్నా. నటిగా కాకుండా భక్తురాలిగా ఆ రోల్ చేస్తున్నా'' అని పేర్కొన్నారు.

Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Sree Seshasai Enterprises Plot No: 98/1, CIE Phase II, Gandhinagar, Quthabullapur Mandal, Medchal-Malkajgiri, Hyderabad-500037.Telangana state and Published From : Samrat Complex, Block A , Flat No : 8A, Saifabad, OPP : A G Office, Beside: Aranya Bhavan, Hyderabad, Pin : 500004, Telangana State, EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.TELTEL/2016/72952.